జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
అతి తక్కువ ఖర్చుతో
మీ స్నేహితులకు బంధువులకు
దసరా శుభాకాంక్షలు తెలపండి
వివరాలకు
8886022523, 9000621111, 9948725373
సంప్రదించండి

సంపుటి 16 సంచిక 58 విశాఖపట్నం శుక్రవారం 20 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00



# జగన్ ఎన్నికల సమర శంఖం

**కురుక్షేత్ర సమరంకు సిద్ధంగా ఉండండి**

**మంచి చేశానని నమ్మితేనే సైనికుడుగా నిలబడండి**

**ఎమ్మిగనూరులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి**

**చేదోడు పథకం కు బటన్ నొక్కి నిధుల విడుదల**

**చంద్రబాబుపై విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి**


కర్నూలు : రాష్ట్రంలో మరో ఆరు నెలల్లో కురుక్షేత్ర యుద్ధం మొదలవుతుందనీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు పథకం కు బట్టనొక్కి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజులు తమ ప్రభుత్వానికి కీలక మన్నారు. ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలు నెరవేర్చమన్నారు. రాబోయే ఆరు నెలల కురుక్షేత్ర యుద్ధం మొదలవుతుందన్నారు. ఈ యుద్ధంలో రాక్షసులు, కౌరవులందరూ ఒకటై సమరానికి సన్నద్ధమవుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉద్దేశించి అన్నారు. ఈ కౌరవులను ఓడించాలంటే మీ అందరి అండదండలు కావాలన్నారు. వైసిపి ప్రభుత్వం వల్ల మంచి జరిగిందని భావిస్తేనే ప్రతి ఒక్కరూ సైనికులుగా నిలబడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**చంద్రబాబు పాలన కుంభకోణాల మయం**

గత చంద్రబాబు ప్రభుత్వ పాలన మొత్తం అవినీతి కుంభకోణాల మయమని ముఖ్యమంత్రి విరుచక పడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ నుంచి ఫైబర్ గ్రిడ్, అమరావతి భూ సేకరణ, విద్యుత్ కొనుగోలు అన్నింటిలో కూడా అడ్డగోలుగా దోచేశారని ఆరోపించారు. దోచిన సొమ్మును దాచుకోవడం పంచుకోవడంతోనే వీరి పాలన ముగిసిందన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గానికి కూడా న్యాయం చేయలేదన్నారు. కనీసం ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. వాళ్లు కూడా చంద్రబాబు మావాడు అని చెప్పుకోవడం లేదని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత మేనిఫెస్టోను చెత్త బుట్టలో పడేశారన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. వాళ్లకు రావాల్సిన సున్నా వడ్డీ వెసులుబాటును కూడా లేకుండా చేశారన్నారు. బ్యాంకుల్లో బంగారం విడిపించుకోలేని పరిస్థితికి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. పొదుపు సంఘాలను డీఫాల్టర్లను చేశారని విమర్శించారు. నేడు వారిని లక్షాధికారులు చేస్తున్నామని చెప్పారు జగన్. బటన్ నొక్కి 2 .33 లక్షల కోట్లకుపైగా నగుదను వారి ఖాతాల్లో వేస్తున్నామని వివరించారు. 31 లక్షల ఇళ్ల పట్టాలను మహిళలకు ఇచ్చామన్నారు. (మిగతా 2లో..)

# అనుమతులు లేని వెలిగొండ ప్రాజెక్ట్ పనులను ఆపండి

## కృష్ణాబోర్డుకి తెలంగాణ లేఖ




హైదరాబాద్: ఎలాంటి అనుమతులు లేకుండా వెలిగొండ ప్రాజెక్టుపై ఎత్తిపోతలు, ఇతర కాంపొనెంట్ పనులు చేపట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నిలువరించాలని కృష్ణా నది యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం కోరింది. అపెక్స్ కౌన్సిల్, బోర్డు అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం కొత్త పనులకు అనుమతులు ఇచ్చిందని కృష్ణా బోర్డుకు తెలంగాణ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ కేఆర్ఎంబీ చైర్మన్‌కు లేఖ రాశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వెలిగొండ ప్రాజెక్టుపై ఎత్తిపోతలు, ఇతర కాంపొనెంట్ పనులకు పరిపాలనా అనుమతులు ఇచ్చారని అందులో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా బేసిన్ వెలుపలకు కృష్ణా జలాలను తరలించడం తగదన్న తెలంగాణ.. కేంద్ర జల శక్తి శాఖ ఆదేశాలను పట్టించుకోకుండా ఏపీ ప్రభుత్వం పనులు చేపడుతోందని ఆక్షేపించింది. వెలిగొండ లాంటి ప్రాజెక్టుల పనులతో తెలంగాణ ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని%ూ% ఫ్లోరైడ్ ప్రభావిత నల్గొండ, కరువు పీడిత ప్రాంతమైన పాలమూరుకు అన్యాయం జరుగుతోందని లేఖలో పేర్కొంది. అనుమతి లేని వెలిగొండ ప్రాజెక్టు, కొత్త కాంపొనెంట్ పనులను ఏపీ చేపట్టకుండా నిలువరించాలని కృష్ణా బోర్డును లేఖలో తెలంగాణ ప్రభుత్వం కోరింది. శ్రీశైలం జలాశయం నుంచి వివిధ ప్రాజెక్టుల ద్వారా ఏపీ కృష్ణ జలాలను బేసిన్ వెలుపలకు తరలిస్తోందని ఇప్పటికే పలుమార్లు అభ్యంతరం తెలిపినట్లు మురళీధర్ పేర్కొన్నారు. కాగా బోర్డు అనుమతులు లేకుండా కొత్త పనులకు ప్రభుత్వం ఎలా ఒప్పుకుంటుందని ప్రశ్నించారు. నిర్మాణానికి అనుమతుల్లేని వెలిగొండ ప్రాజెక్టు పనులను ఏపీ ప్రభుత్వం కొనసాగించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే పలు మార్లు ఫిర్యాదు చేసినా.. సంబంధిత అధికారులు స్పందించలేదని అందువల్లే లేఖ రాయాల్సి వచ్చిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వచ్చే జలాలను వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించడంపై తెలంగాణ బోర్డు కృష్ణా నది బోర్డుకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. తాజాగా.. అసలు అనుమతులే లేని ప్రాజెక్టు దగ్గర ఎత్తిపోతలు, ఇతర కాంపోనెంట్ పనులు చేపట్టం ఏంటని లేఖలో పేర్కొంది. దీనిపై బోర్డు వెంటనే ఏపీ ప్రభుత్వాన్నీ అడ్డుకోవాలని తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ కేఆర్ఎంబీకి తెలిపారు. కేఆర్ఎంబీ ఇకనైనా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# అతి త్వరలో రాబోతున్న మరో రాజకీయ పార్టీ

# "ఆల్ తెలుగు ప్రజా పార్టీ"..!




హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: అవును మీరు విన్న ది నిజమే..పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి(పార్స్ ) ఆధ్వర్యంలో అతి త్వరలో రాబోతున్న'ఆల్ తెలుగు ప్రజాపార్టీ' గా వస్తున్నట్లు సమాచారం. అంబేద్కర్, పూలే ఆశయాలు లక్ష్యాలుగా వస్తున్న ఏకైక పార్టీ ఇదే కాబట్టి తెలుగు ప్రజలు ఈ నూతన రాజకీయ పార్టీని అక్కున చేర్చుకుంటారని, ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలకన్నిటికీ భిన్నంగా ఈ ఆల్ తెలుగు ప్రజా పార్టీ మేనిఫెస్టో ఉండబోతుందని, అలాగే ప్రస్తుతమున్న రాజకీయ పార్టీలన్నీ కూడా కుల ప్రాతిపదికన నడుస్తూ, స్కామ్‌లు, స్కీములు అంటూ ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ, ప్రజా సమస్యలను , రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేసిన ఈ తరుణంలో ఈ ఆల్ తెలుగు ప్రజా పార్టీ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభంజనం సృష్టించే అవకాశం ఎక్కువ ఉందని అప్పుడే ప్రజల్లో చర్చలు మొదలయ్యా యి... నూతన ఉత్తేజంతో, యువత, నిరుద్యోగుల ఆశలకు వారధిగా, పేద ప్రజలకు, బహుజనులకు కొండంత అండగా ఈ ఆల్ తెలుగు ప్రజా పార్టీ నిలుస్తుందని ఆశిద్దాం.


# ఇండియా కూటమిపై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు

**కాంగ్రెస్‌తో చేతులు కలపబోమన్న ఎస్పీ చీఫ్**



లక్నో : విపక్ష ఇండియా కూటమిలో లుకలుకలు తీవ్రస్థాయికి చేరాయి. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలను అపహాస్యం చేస్తోందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో కూటమి పనిచేయదని తెలిస్తే ఇండియా కూటమిపై కాంగ్రెస్ ఓపెన్‌గా ఉండేదని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో చేతులు కలపడంపై తమ పార్టీ పునరాలోచిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు మధ్యప్రదేశ్‌లో 18 స్థానాల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ పరిణామం బీజేపీ వ్యతిరేక ఓట్లలో చీలికకు దారితీసి మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పాలక బీజేపీకి ఉపకరిస్తుందని భావిస్తున్నారు. ఈ దిశగా తాము మధ్యప్రదేశ్ మాజీ సీఎం, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ కమల్ నాథ్‌తో చర్చించామని, పార్టీ సామర్ధ్యంపై తాము చర్చించామని, గతంలో తమ ఎమ్మెల్యేలు గెలిచిన స్దానాలు, రెండో స్ధానంలో నిలిచిన నియోజకవర్గాలపై సంప్రదింపులు జరిపామని చెప్పారు. తమకు ఆరు స్ధానాలు కేటాయించేందుకు ప్రయత్నిస్తామని కాంగ్రెస్ నేతలు వెల్లడించినా ఆ దిశగా ఎలాంటి ప్రయత్నం జరగలేదని అన్నారు. రాష్ట్రంలో పొత్తులుండవని తనకు తెలిస్తే తాము కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపేవారం కాదని పేర్కొన్నారు. వారు తమతో ప్రవర్తించిన తరహాలోనే తామూ వ్యవహరిస్తామని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు దిశగా చర్చలు జరపబోమని అఖిలేష్ యాదవ్ తేల్చిచెప్పారు.

# నవంబర్ 1 వరకు చంద్రబాబు రిమాండ్ పొడిగింపు




విజయవాడ : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్కిల్ స్కాం కేసులో మరో ఎదురుదెబ్బ తగిలింది. చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను నవంబర్ 1 వరకు పొడిగించింది విజయవాడ ఏసీబీ కోర్టు. ఇకపోతే స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు నాయుడు రిమాండ్ నేటితో ముగియనుంది. ఈ నేపథ్యంలో సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను పొడిగించాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడును వర్చువల్‌గా ఏసీబీ న్యాయమూర్తి విచారించారు. అనంతరం చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను పొడిగించింది. నవంబర్ ఒకటి వరకు రిమాండ్ పొడిగిస్తున్నట్లు విజయవాడ ఏసీబీ కోర్టు తెలిపింది. హెఈ క్రమంలో జైలులో తన సెక్యూరిటీ విషయంలో పలు అనుమానాలు ఉన్నాయని చంద్రబాబు కోర్టుకు తెలిపారు. దీంతో భద్రత విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖిత పూర్వకంగా అందించాలని కోర్టు ఆయనకు సూచించింది. వాటిని వివరిస్తూ జైలు నుంచి లేఖ రాయాలని జడ్జి చెప్పారు. ఆ లేఖను తనకు అందజేయాలని జైలు అధికారులను ఆదేశించారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో దాఖలైన పిటిషన్ల నేపథ్యంలో జడ్జి స్పందించారు. చంద్రబాబు ఆరోగ్యంపై అధికారులను ఆరా తీశారు. ఆయన మెడికల్ రిపోర్టులు కోర్టుకు అందజేయాలని ఆదేశించారు. చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# మోసపూరిత హామీలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్ : అమిత్ షా



రాయ్‌పూర్ : కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెడుతుందని, ఎన్నికల హామీలను ఆ పార్టీ ఎన్నడూ నెరవేర్చదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కొండగావ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ఎన్నడూ ఎలాంటి చర్యలు చేపట్టలేదని, నెరవేర్చని హామీలతో వారిని మోసగిస్తుందని ఆరోపించారు. నక్సలిజంను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో చత్తీస్‌గఢ్‌లో నక్సలిజం పెరిగిందని, కానీ గతంలో బీజేపీ పాలనలో నక్సలిజాన్ని ఏకంగా 70 శాతం తగ్గించగలిగామని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే నక్సల్స్ సమస్యను రూపుమాపుతామని, బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూపేష్ బాఘెల్ మద్యం షాపులు ఓపెన్ చేయడం, స్కాముల్లో మునిగితేలడం, బొగ్గు కుంభకోణానికి తెరలేపడం మినహా ప్రజలకు చేసిందేమీ లేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో మహదేవ్ యాప్ వంటి అవినీతి, కుంభకోణాలు లెక్కకు మిక్కిలిగా చోటుచేసుకున్నాయని మండిపడ్డారు.

# రాష్ట్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల(ఎల్ ఎఫ్ ఎల్ హెచ్.,ఎమ్.,ల) రాష్ట్ర సదస్సు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ లోని గోరిల దొడ్డి,ఏ పి టి ఎఫ్ ఆఫీసు లో రాష్ట్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల(ఎల్ ఎఫ్ ఎల్ హెచ్.,ఎమ్.,ల) రాష్ట్ర సదస్సు . రాష్ట్ర అధ్యక్షులు బలివాడ. ధనుంజయ్ రావు అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు ప్రారంభోపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ మధ్యకాలంలో బదిలీల విషయంలో గానీ, ప్రమోషన్ల విషయంలో గాని ఇబ్బందులు గురి చేసినటువంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు . ప్రాథమిక పాఠశాలల పటిష్టతకు ఒక ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు అవసరత ఉన్నదని ,తప్పనిసరిగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను నియమించాలని కోరారు .రాష్ట్ర సదస్సుకు గుంటూరు మిర్చి యార్డ్ మార్కెట్ చైర్మన్ షేక్ సుభాని పాల్గొని అన్ని వృత్తులలో కెల్లఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని ,డాక్టర్లు గాని ఇంజనీర్లు గాని ,లాయర్లు గాని రాజకీయ నాయకులు గాని ఉపాధ్యాయుల యొక్క విద్యా బోధన ద్వారా తయారవుతారని, అటువంటి ఉపాధ్యాయులకు సమాజంలో అన్ని అంశాల్లో సముచిత స్థానం కల్పించి, గౌరవించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉందని, అప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని తెలిపారు .










ప్రధానంగా రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఈ సదస్సులో పాల్గొని తమ గురువులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విజయవాడ పోలీస్ డిసిపి పి. రమణ పాల్గొని సమాజంలో నైతిక విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుడు పాత్ర చాలా విశిష్టమైనదని ,గురువు దైవంతో సమానమని కీర్తించారు .ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వి పాండురంగ వరప్రసాద్ పాల్గొని నేడు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారం మార్గాలను తెలియజేస్తూ, సంఘటితంగా పోరాడితే తప్ప విజయాలు సాధించలేమని దానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు సమిష్టి చేయాలని ప్రధానంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘానికి మా ఏపీటీఎఫ్ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు బొంగు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అర్హతలను అనుసరించి స్కూల్ అసిస్టెంట్ తో సమానంగా జూనియర్ లెక్చరర్ గా డైట్ లెక్చరర్ గా మరియు ఎంఈఓ గా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల అభ్యున్నతికి ప్రతి పాఠశాలలో సీనియర్ ప్రధానోపాధ్యాయుడు ద్వారా మంచి జరుగునని, నాణ్యమైన విద్యను అందించడానికి దోహదపడునని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ బషీర్ పాల్గొని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ విషయాల్లో గాని రేషలైజేషన్ విషయంలో గాని ఒక క్రమ పద్ధతిలో జరగాలని కోరారు .మరొక రాష్ట్ర కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు కార్యక్రమాలు గాని, మధ్యాహ్న భోజనం పథకం గాని, జగనన్న విద్యా కానుకలు అందజేసే కార్యక్రమాల్లో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని ,సీనియర్లుగా వారి అనుభవాలతో ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి కృషి జరుగుతుందని తెలిపారు . ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అర్హతలను అనుసరించి స్కూల్ అసిస్టెంట్ తో సమానంగా జూనియర్ లెక్చరర్ గా డైట్ లెక్చరర్ గా మండల విద్యాశాఖ అధికారులుగా పదోన్నతులు కల్పించాలని విజయవాడలో గల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర వార్షిక సమావేశంలో రాష్ట్ర నలుమూల నుండి వచ్చిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందరూ సంఘం అధ్యక్షులు బలివాడ ధనుంజయ రావును (శ్రీకాకుళం )వారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు గుంటూరు మిర్చి యార్డు మార్కెట్ చైర్మన్ షేక్ సుభాని , విజయవాడ పోలీసు డిసిపి పి రమణ ని, ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు వి పాండురంగ వరప్రసాద్ ని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు బలివాడ ధనుంజయ రావుని కార్యదర్శులు ఎస్సే బషీర్, గురజాల శ్రీనివాసరావు, షేక్ ఇమామ్ భాష ,ఎం లక్ష్మీనారాయణ జి నాగేశ్వరరావు ,జీ టీవీ సుదర్శన పట్నాయక్, గాజు నాయుడు ,కే. ఝాన్సీ లక్ష్మి ,%ణ%.హనుమంతరావు గార్లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ లో రాష్ట్ర అధ్యక్షులుగా బలివాడ ధనుంజయ రావు (శ్రీకాకుళం )ప్రధాన కార్యదర్శులుగా ఎస్ఏ బషీర్, గురజాల శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా పొంగు సత్యనారాయణ ,ఉపాధ్యక్షులుగా డి. హనుమంతరావు, అలీముల్లా %్జ%.సుదర్శన పట్నాయక్, కార్యదర్శులుగా కరిముల్లా ,నేమాల రమణ, ఎం లక్ష్మీనారాయణ, జి నాగేశ్వరరావు ,జి విజయకుమార్ కే వీరారెడ్డి ,ముఖ్య సలహాదారులుగా మెండతవుడు నాగ శేషు, మహిళా ప్రతినిధిగా కే ఝాన్సీ లక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఖాళీ భవనాల వివరాలు సేకరిస్తున్న అధికారులు

విశాఖపట్టణం, అక్టోబరు 19, :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డిసెంబర్ నాటికి వైజాగ్ నుంచి పాలన సాగుతుందని ప్రకటించారు. రాజధానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయన్న జగన్, మూడు నెలల తర్వాత అమరావతి నుంచి షిఫ్ట్ అయ్యేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మంచి ప్రాంతం వెతకమని ఇప్పటికే అధికారులకు సూచించినట్లు, మధురవాడలోని ఐటీ హిల్స్-2పై ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఇటీవలే జగన్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రావాలంటే పెద్ద సెటప్ అవసరం ఉంటుందని, భద్రతాపరమైన ఏర్పాట్లతో పాటు ఉన్నతాధికారులు ఉండటానికి భవనాలు కావాలన్నారు. అన్ని అనుకూలిస్తే డిసెంబరులోనే మకాం మార్చేయనున్నట్లు ప్రకటించారు. జగన్‌మోహన్‌రెడ్డి వైజగ్ కు మకాం మార్చేస్తానని ప్రకటించడంతో అధికారులు అవసరమైన ఏర్పాట్ల నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి, సీఎంవోలో కీలక అధికారుల నివాసాలకు అవసరమైన భవనాలను గుర్తించేందుకు ఐఏఎస్‌లతో ప్రభుత్వం కమిటీ నియమించింది. దీంతో సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీ, విశాఖ నగరంలో అందుబాటులో ఉన్న భవనాల వివరాలు సేకరించే పనిలో బిజీ అయ్యారు. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్, సాధారణ పరిపాలన శాఖ సర్వీసెస్ విభాగం కార్యదర్శి పోలా భాస్కర్ ఇప్పటికే జిల్లా అధికారులతో పలు సార్లు సమావేశం అయ్యారు. ఏ యే ప్రాంతంలో ఏ యే భవనాలు ఖాళీగా ఉన్నాయి ? ఆ భవనాల విస్తీర్ణం ఎంత ? ఏ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు అనుకూలంగా ఉంది ? భద్రతాపరంగా లోపాలు ఏమైనా ఉన్నాయా అన్న అంశాలపై ఐఏఎస్ ల కమిటీ వివరాలు రాబడుతోంది. రుషికొండ వద్ద రాడిసన్ బ్లూ హోటల్ ఎదురుగా ఉన్న పర్యాటకశాఖకు చెందిన మూన్ ల్యాండ్ ప్రాజెక్టు స్థలంపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్లాటినం జూబ్లీ అతిథిగృహంతో పాటు లోపల కొన్ని బంగ్లాలు ఖాళీగా ఉన్నాయి. కొత్తగా పూర్తయిన ఖాళీ భవనాలు కొన్ని ఉన్నట్లు తెలిసింది. విమ్స్, ఆంధ్ర వైద్య కళాశాలలో కొత్తగా నిర్మిస్తున్న వాటి వివరాలు అధికారులు కలెక్టరుకు అందజేశారు. ఆ వివరాలన్నీ కమిటీకి అందజేసినట్లు సమాచారం. అంతకుముందు కమిటీలోని కీలక అధికారి రుషికొండ మార్గంలో పర్యటించినట్లు తెలిసింది. వీఎంఆర్‌డీఏ కీలక ప్రాజెక్టుల మీద మంత్రి ఆదిమూలపు సురేశ్ సమీక్షించారు. ప్రతి శాఖకు సంబంధించిన భవనాల విస్తీర్ణం, ప్రస్తుత వినియోగం, ఖాళీ వంటి అంశాలపై ఆరా తీశారు. ఇదే సమయంలో కొత్తగా నిర్మిస్తున్న భవనాలు, వాటికి సంబంధించిన పనులు ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకున్నారు. ఇప్పటికిప్పుడు పునరుద్ధరించి అప్పగించడం కష్టమన్నట్లు తెలిసింది. వివిధ శాఖల ప్రధాన కార్యాలయాల ఏర్పాటు కోసం వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీకు చెందిన ఖాళీ భవనాలు, వాణిజ్య సముదాయాల పైనా నివేదికలు తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. దసరా తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్ పాలనను విశాఖ నుంచే అందించాలని భావించారు. అది కాస్త డిసెంబర్ కు పోస్ట్ పోన్ అయింది. డిసెంబరు 21న జగన్ పుట్టినరోజు నేపథ్యంలో ఆ రోజన లేదా కొద్దిగా అటూ ఇటుగా విశాఖకు వెళతారని తెలుస్తోంది. మూడు రాజధానుల అంశానికి సంబంధించిన కేసుపై విచారణను సుప్రీంకోర్టు డిసెంబరుకు వాయిదా వేసింది. కోర్టులో ఎలాంటి నిర్ణయం వస్తుందో చూసిన తర్వాతే సీఎం విశాఖకు వెళ్తారన్న వార్తలూ వస్తున్నాయి.

# టీడీపీ గూటికి బాలినేని..?

ఒంగోలు, అక్టోబరు 19 :మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సెక్యూరిటీని సరెండర్ చేయడం కలకలం రేపుతోంది. భూ అక్రమాలకు బాధ్యులైన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ భద్రతా సిబ్బందిని సరెండర్ చేయడం వెనుక స్కెచ్ ఉందని ప్రచారం జరుగుతోంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ముఖ్యమంత్రి బంధువైన బాలినేని భద్రతా సిబ్బంది అక్కర్లేదంటూ రెండ్రోజుల క్రితం డీజీపీకి లేఖ రాశారు. భూ అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసుల అలసత్వం వహిస్తున్నారని బాలినేని ఆరోపిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురిని అరెస్ట్ చేసినా కీలక సూత్రధారుల్ని పట్టుకోవడం లేదని బాలినేని ఆరోపిస్తున్నారు. అయితే బాలినేని డిమాండ్‌కు పట్టుబడుతున్న వారు కూడా వైసీపీ నాయకులే కావడంతో ఈ వ్యవహారం రాజకీయంగా దుమారం రేపుతోందిప్రకాశం జిల్లా ఒంగోలులో ఇటీవల నకిలీ పత్రాలలో భూములు కబ్జా చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. భూముల ఆక్రమణ వ్యవహారంలో బాలినేని సూచనలతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. అదే సమయంలో పోలీసుల దర్యాప్తు తీరుపై బాలినేని శ్రీనివాసరెడ్డి ఆగ్రహంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. భూములను కాజేసిన వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన వారిని విస్మరించి కేవలం కొందరిని మాత్రమే అరెస్టు చేయడాన్ని బాలినేని తప్పు పడుతున్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి ఈ కేసుతో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు కేసు దర్యాప్తు ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని, కుంభకోణంలో పాల్గొన్న వ్యక్తుల ప్రమేయంపై పూర్తిస్థాయిలో ఆధారాలు సేకరించిన తర్వాతే అరెస్టులకు ఉపక్రమిస్తామని పోలీసులు



చెబుతున్నారు. బాలినేని చెప్పిన వారిని అరెస్ట్ చేయడం సాధ్యం కాదని పోలీసు అధికారులు మాజీ మంత్రికి తేల్చి చెప్పారుఆగ్రహించిన బాలినేని తనకు పోలీసులు కల్పిస్తున్న రక్షణ అవసరం లేదని, వారి వైఖరికి నిరసనగా వ్యక్తిగత భద్రతా సిబ్బందిని సరెండర్ చేస్తున్నట్లు డీజీపీ రాజేంద్రనాథరెడ్డికి సోమవారం రాత్రి లేఖ రాశారు. ఎస్కార్ట్ వాహనంతో పాటు నలుగురు వ్యక్తిగత భద్రతా సిబ్బందిని జిల్లా పోలీసు కార్యాలయానికి మంగళవారం సాయంత్రం సరెండర్ చేశారు. నకిలీ పత్రాలతో భూ ఆక్రమణలతో పాటు నకిలీ వీలునామాల కేసు ఒకటీ రెండు రోజుల్లో పూర్తయ్యేది కాదని, దీని లోతుపాతులు తెలుసుకోడానికి కొంత సమయం పడుతుందని ఒంగోలు ఎస్పీ స్పష్టం చేశారు. కొన్ని సందర్భాల్లో సంవత్సరం కూడా పట్టే అవకాశం ఉందని, దర్యాప్తులో ఎవరి ఒత్తిళ్లూ లేవని మలికాగార్గ్ చెప్పారుకేసు దర్యాప్తును డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి స్వయంగా సమీక్షిస్తున్నారని రాజకీయాలతో ప్రయేయం లేకుండా దర్యాప్తు ప్రక్రియ సాగుతోందన్నారు. కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న విమర్శలు సహేతుకం కాదని కొట్టి పడేశారు. ప్రతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఎవరెవరి ప్రమేయం ఉందో నిర్ధారించుకుని సాక్ష్యాధారాలు సేకరించిన తర్వాతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు దర్యాప్తును దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్ పర్యవేక్షిస్తున్నారని, ప్రస్తుతం అదనపు ఎస్పీకి అప్పగించినట్లు చెప్పారు. వీరితో పాటు ఒంగోలు డీఎస్పీ, సబ్ డివిజన్‌లోని సీఐలు, సాంకేతిక నైపుణ్యంపై పట్టు కలిగిన ఎస్సైలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. భూ కుంభకోణంలో ప్రమేయం ఉన్న ఎవరినీ వదిలిపెట్టేది లేదన్నారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తన గన్‌మెన్లను వెనక్కి పంపించారనే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. మరోవైపు బాలినేని అరెస్ట్‌కు పట్టుబడుతున్న వారిలో ఒంగోలు కార్పొరేషన్‌లో కీలక పదవిలో ఉన్న వైసీపీ నాయకుడితో పాటు మరికొందరు ముఖ్య నేతలు ఉన్నారు. వీరంతా బాలినేని వర్గంగానే ఉన్నారు.

# జగన్ ఎన్నికల సమర శంఖం

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు హయాంలో రాష్ట్రం ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. అప్పట్లో గజదొంగల ముఠా రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు. ఇప్పుడు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు పడుతోందని చెప్పారు. జాబు రావాలంటే బాబు రావాలంటూ చెప్పి ఓట్లు వేయించుకొని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. తమ హయంలో భారీగా ఉద్యోగాలను ఎస్సీ, ఎస్టీ బీసీలకు కల్పించామని తెలిపారు.


**జగనన్న చేదోడు కింద నిధుల జమ**

ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు పథకం కింద 3,25,020 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.325.02 కోట్లు జమ చేశారు ముఖ్యమంత్రి. జగన్.కంప్యూటర్ బటన్ నొక్కి అర్హులైన రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీలకు రూ.10 వేల చొప్పున చేదోడు సాయం అందించారు. ఈ విడతలో 1,04,551 మంది రజకులకు రూ.104.55 కోట్లు, 1,80,656 మంది టైలర్లకు రూ.180.66 కోట్లు, 39,813 మంది నాయీ బ్రాహ్మణులకు రూ.39.81 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రం విడిపోయాక ఇప్పటి వరకు రెండు ప్రభుత్వాలు రాష్ట్రాన్ని పాలించాయన్నారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి తేడా గురించి చెబుతూ.. గతానికి ఇప్పటికి రాష్ట్రం మారలేదు, బడ్జెట్ మారలేదన్నారు. రాష్ట్రంలో మారిందల్లా కేవలం ముఖ్యమంత్రి మాత్రమేనని పేర్కొన్నారు. అయినా గతంలో జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతోందని, అదెలా సాధ్యమైందో ఆలోచించాలని ప్రజలను కోరారు.కేవలం ముఖ్యమంత్రి మారడం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. గతంలో పొదుపు సంఘాల మహిళల సమస్యలు తొలగిపోవాలంటే చంద్రబాబు పాలన రావాలంటూ టీవీల్లో అడ్వర్టైజ్ మెంట్ వచ్చేదని జగన్ గుర్తుచేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాడు, ముఖ్యమంత్రి అయ్యాడు. అయినా పొదుపు సంఘాల మహిళల కష్టాలు మాత్రం పోలేదని వివరించారు. ఉన్న కష్టాలు తీరకపోగా అప్పటి వరకు వచ్చిన సున్నా వడ్డీ పథకం కూడా చంద్రబాబు ఎత్తేశారని విమర్శించారు. రైతన్నలకూ ఇదే పరిస్థితి ఎదురైందని, పంట రుణాల మాఫీ విషయంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని, సున్నా వడ్డీ పథకానికి రైతులు దూరమయ్యారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో గజదొంగల ముఠా ఉండేదని, ప్రజల సొమ్మును దోచుకునే కార్యక్రమం జరిగేదని జగన్ విమర్శించారు. కానీ తమ ప్రభుత్వంలో అలా కాదని వెనుకబడిన కులాలను, వర్గాలను.. వెన్నెముక మాదిరిగా దృఢంగా మారుస్తామూ అని ఏదైతే మాట ఇచ్చామో పాదయాత్ర సందర్భంగా.. ఈ రోజు నేను మీ బిడ్డగా మీ అన్నగా..మీ తమ్ముడిగా.. సగర్వంగా తలెత్తుకుని చెబుతున్నట్లు వెల్లడించారు. ఈ 52 నెలల పరిపాలనలో నవరత్నాల్లోని ప్రతీ ఒక్క కార్యక్రమం ద్వారా నా ఎస్సీలను, నా ఎస్టీలను, నా బీసీలను, నా మైనారిటీలను, నా నిరుపేద వర్గాలను చేయి పట్టుకుని నడిపించగలిగాను. వారి జీవిత ప్రయాణంలో తోడుగా ఉండగలిగామని సగర్వంగా, మీ బిడ్డగా చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. జగనన్న చేదోడు నిధుల జమ వరుసగా నాలుగో ఏడాది అందజేస్తున్నట్లు చెప్పారు. ఎక్కడా అవినీతి, వివక్ష లేకుండా నేరుగా ఖాతాల్లోకి నిధులు జమ చేస్తున్నామన్నారు.

# కడపలో స్టీల్ ప్లాంట్ అడుగులు

కడప, అక్టోబరు 19, : రాయలసీమ ప్రాంత ప్రజలు సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న కడప స్టీల్ ప్లాంట్‌తో ఏర్పాటుకు వడివడిగా అడుగులుపడుతున్నాయి. ఇందులో భాగంగా జేఎస్ డబ్ల్యూ సంస్థ రంగంలోకి దిగింది. సున్నపురాళ్లపల్లెలో స్థలాన్ని జిందాల్ స్టీల్ వర్క్ మేనేజ్మెంట్ ఇద్దరు జపనీస్ వారితో కలిసి ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి సందర్శించారు. ఈ మేరకు ఆర్డిఓ శ్రీనివాసులు వారికి స్వాగతం పలికారు. మండల పరిధిలోని సున్నపురాల పల్లె మాజార కన్నెతీర్థం వద్ద ఈ ఏడాది ఫిబ్రవరిలో సీఎం వైఎస్ జగన్ వచ్చి జిందాల్ వారితో రెండోసారి శంకుస్థాపన చేసిన ప్రదేశంలో స్థలాన్ని చూపించి వారికి కావలసిన సమాచారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.ఇకపోతే కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో జేఎస్ డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్‌కు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కడప స్టీల్ ప్లాంట్‌తోపాటు రాష్ట్రంలోని పలు పరిశ్రమల ఏర్పాటుకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కడప స్టీల్ ప్లాంట్‌తో పాటు మొత్తం రూ.23,985కోట్ల రుపాయల పెట్టుబడులకు అమోదం లభించిందని తెలిసిందే. కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో జేఎస్ డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్‌కు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండు విడతల్లో మొత్తం రూ.8,800 కోట్ల పెట్టుబడులు పెడతారు. జేఎస్ డబ్ల్యూ గ్రూప్ మొత్తం 22 బిలియన్ డాలర్ల కంపెనీ. ఈ జేఎస్ డబ్ల్యూ సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా స్టీల్, ఎనర్జీ, తయారీ, సిమెంటు, పెయింటింగ్ రంగాల్లో కంపెనీ ప్లాంటులు ఉన్నాయి. ఏడాదికి 27 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులను సాధిస్తున్న కంపెనీ కడపలో కూడా ప్లాంట్ నిర్మాణాన్ని చేపడుతోంది. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీగఢ్, ఒడిశాల్లో జేఎస్ డబ్ల్యూకి కర్మాగారాలు ఉన్నాయి. త్వరలోనే ఏపీలో కూడా ప్లాంట్ నిర్మాణం జరగబోతుంది.

## సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న కొమ్మినేని



శ్రీకాకుళం, అక్టోబర్ 19 : అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని ఏపీసీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు గురువారం దర్శించుకున్నారు. ఆలయ సందర్శనకు విచ్చేసిన ఛైర్మన్ కు ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసారు. ఈ సందర్భంగా అనివెట్టి మండపంలో ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించగా ఆలయ ప్రధాన అర్చకులు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను ఛైర్మన్ కు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయ విశిష్టతను ఛైర్మన్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి శ్రీనివాస్ జీవన్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి చెన్నకేశవ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్ అరసవిల్లి దేవాలయ సుపరేంటెండెంట్ కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమవరం, అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం పార్లమెంటు సభ్యులు కనుమూరి రఘురామకృష్ణం రాజు మంజూరు చేసిన ఎంపీ లాడ్స్ నిధులతో పాలకోడేరు గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గురువారం పాలకోడేరు గ్రామంలోని ఆరు, ఏడవ వార్డులలో డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఓఎస్డీ కొత్తపల్లి నాగరాజు, ఎంపీ పర్సనల్ సెక్రటరీ కృష్ణ వర్మ, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు, పాలకోడేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి ఠాగూర్ కోటేశ్వర రాజులు పాల్గొని డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు గ్రామసర్పంచ్ ఇంజేటి మరియమ్మ, మాజీ సర్పంచ్ ఆళ్ల అప్పలరాజు, వార్డు సభ్యులు గొట్టుముక్కల రాము, గాదిరాజు రఘువర్మ, సన్మానం మరియమ్మ, ఆళ్ల నాగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సత్యనారాయణ, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు దొంగ కృష్ణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, టి. లెనిన్, పి. బ్రహ్మారావు, పి అప్పన్న, పి రామకృష్ణ, కే. కాశి, కాను బోయిన వెంకట్రామయ్య, ఇంజేటి లక్ష్మీపతి, గ్రామ ప్రధాన కార్యదర్శి పెంటకోటి మాధవరావు, ఎంపీ రఘురామ కృష్ణంరాజు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు చిత్రపటానికి నివాళులర్పించిన వైసీపీ యువ నాయకుడు నూక తోటి రాజేష్



ప్రజాపాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ఆర్ పురం మండలం వైఎస్ఆర్సిపి మండలం మాజీ అధ్యక్షులు అనంత రెడ్డి పెద్ద కుమారుడు కోడలు ఈటీవీలో మృతి చెందింది. మూలూరు గ్రామంలో కర్మ క్రియలకు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ యువ నాయకుడు రాజేష్ పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన ఏకాంబరం రెడ్డి ఇటీవల మరణించాడు. ఆయన కర్మ క్రియలకు హాజరయ్యి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గురువారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి, డిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి ,ఎస్ఆర్ పురం మండల సర్పంచ్ సంఘ అధ్యక్షులు దిలీప్ రెడ్డి భూపతి రెడ్డి ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలి .. జిల్లా కలెక్టర్



మచిలీపట్నం అక్టోబర్ 19 ప్రజాపాలన :పిల్లలు, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను అధిగమించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ వారి బంగ్లా నుంచి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆయా అంశాలలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో చేరుకునేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పాఠశాల విద్య, ఎస్ డీజీ (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్), వైద్య ఆరోగ్యం, శిశు సంక్షేమ మహిళాభివృద్ధి, జగనన్నకు చెబుదాం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ఆయన సమీక్షించి కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రాలను అందించడంతోపాటు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు వారి వయసుకు తగ్గ బరువు, ఎత్తు కొలతలను కచ్చితంగా రిజిస్టర్లో నమోదు చేయాలని, మొదట అంగనవాడి కార్యకర్త నమోదు చేసిన కొలతలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీ హెచ్ ఓ), సచివాలయ మహిళా పోలీస్ ఇరువురి సమక్షంలో తిరిగి మరోమారు కొలతలను పరిశీలించాలని చెప్పారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల వద్దకు వచ్చే ప్రజల ఫోన్ లలో ఆరోగ్యశ్రీ సిటిజన్ మొబైల్ యాప్ ను లాగిన్ చేయాలని, ఈ ప్రక్రియ కోసం ప్రత్యేకమైన సమయం కేటాయించే అవసరం లేకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జి గీతాబాయి, జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెర సుల్తానా, ఐసిడిఎస్ పిడి సువర్ణ, ముఖ్య ప్రణాళిక అధికారి కె. బద్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సి.ఎం సభ ప్రాంగణానికి ముట్టడించిన విద్యార్థి సంఘం నేతలు....








ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : జిల్లాలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఎమ్మిగనూరు జగనన్న చేదోడు కార్యక్రమం పర్యటన సందర్భంగా సభా ప్రాంగణాన్ని విద్యార్థి సంఘాల నేతలు ముట్టడించారు. అనంతరం పోలీసులు విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేసి ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షబీర్ బాష, పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు అఖండ, బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాని కరువు జిల్లా గా ప్రకటించి కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేసి, కరువు స్కాలర్ షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లాలో ఉన్నటువంటి రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధి కొరకు వంద కోట్లు నిధులు కేటాయించాలని ,జిల్లాలో ఉన్నటువంటి సాంఘిక ,సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఎమ్మిగనూరు లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసి అన్ని రంగాల కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు. క్లస్టర్ యూనివర్సిటీ కట్టడాల్లో కోట్ల రూపాయలు దోచుకున్నట్టువంటి ప్రజాప్రతినిధులు పై విచారణ జరిపించి ,అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు నిర్మించి ,పూర్తి స్థాయిలో ఫ్యాకల్టీ నియమించాలని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ అండ్ కాస్మొటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలని కోరారు. అలాగే నూతన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల విలీనం పేరుతో గ్రామీణ విద్యార్థులకు ప్రాథమిక విద్యను దూరం చేసారని అన్నారు. మెడికల్ విద్యార్థులకు శాపంగా మారిన జి.ఓ 107,108 రద్దు చేయలాని డిమాండ్ చేశారు. జీఓ 77 తీసుకువచ్చి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పి.జి. విద్యను దూరం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలు వలన విద్యావ్యవస్థ ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ. ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దస్తగిరి, పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు కెరమణ, బి.రామకృష్ణ పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే గా పులివర్తి నాని కి ఒక్కసారి అవకాశం ఇవ్వండి



పాకాల, అక్టోబర్ 19 (ప్రజాపాలన న్యూస్)::మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారని. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమం తో కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. గురువారం సాయంత్రం పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు మహిళలు, హారతులతో నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, కక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించారని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో టిడిపి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాం. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని....నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. గెలిచిన ఆరు నెలల్లో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తాం.... ఈ నాలుగేళ్లలో చంద్రగిరి నియోజకవర్గం లో అభివృద్ధి ఏమాత్రం జరిగిందో ప్రజలకు వివరిస్తూ వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ కళాశాలలో నూతన పూర్వ విద్యార్థుల ఫ్రెషస్ డే ని ఘనంగా నిర్వహించారు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్19: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం ఆనందపురం లో గాయిత్రి డిగ్రీ కళాశాలలో గురువారం -2023 నిర్వహించిన వేడుకలలో నూతన పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, జానపద నృత్యాలు ప్రదర్శనలుచే అలరించాయి. ఈ సంద్భంగా కాళాశాలకు ముఖ్య అతిది గా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్లు కే సురేంద్ర మోహన్ విద్యార్థులను ఉద్దేసింది విద్యార్థులకు భవిష్యత్ దిశా నిర్ధేశం కోసం వివరించి అలాగే ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉమదేవి, సావిత్రి, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. అలాగే కళాశాల డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతు విద్యార్థుల భవిష్యత్తు పెంచే దిశగా కృషి చేయాలని, లక్ష్యాలను నిర్దేశించుకుంటే వాటికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు.. అలాగే కళాశాల చైర్మన్ కవెంకటరావు మాట్లాడతు" గాయిత్రి డిగ్రీ కళాశాల అంటే బంగారు. భవిష్యత్తు బాట అని ఎంతో మంది విద్యార్థులు ప్రభుత్వ రంగంలో స్థిరపడ్డారని ". తెలియజేసారు. అలాగే కళాశాల డైరక్టర్ మరియు ప్రిన్సిపల్ గారు %ణ%. అప్పల రాజు మా కళాశాలలో చదివిన విద్యార్థులు మార్కులతో పాటు, స్కిల్స్, %జ=% క్లాస్లు కూడా నేర్పించడం జరుగుతుంది. అలాగే ఆంద్ర విశ్వవికాలయాం ఆద్వర్యంలో జరిగిన సెమిస్టర్ లో అత్యదిక మార్కులు పొందిన వాటికి అవార్డు బహమతిగా ఇవ్వడం జరిగింది. అని పేర్కొన్నారు.

## పద్మనాభం పంచాయతీల్లో పొలంబడి కార్యక్రమం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 19: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలంలోని పులి పంచాయతీల్లో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగినది .ఈ యొక్క కార్యక్రమానికి భీమిలి సహా వ్యవసాయ సంచాలకులు బి విజయ ప్రసాద్ పాల్గొన్నారు. గంధవరం గ్రామంలోని వరి పొలాలను పరిశీలించి వరిలో ఆకు మడత తెగులును గుర్తించడం జరిగింది, నివారణ కొరకు కార్బైడ్ హైడ్రోక్లోరైడ్ ఒక ఎకరాకు 350 ఎం.ఎల్ చొప్పున పిచికారి చేయాలని అన్నారు. అనంతరం పాండ్రంగి గ్రామంలో వరి పొలాల్లో పొడ తెగులును ,దోమ కాటును గుర్తించడం జరిగిందని నివారణ కొరకు ఎకరాకు హెగ్సా కోనజల్ 100 ఎమ్ ఎల్ మరియు ఎసిడేట్ 250 ఎంఎల్ ను కలిపి పిచికారి చేయాలన్నారు. రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడరాదని వ్యవసాయ అధికారులు సలహా మేరకు మాత్రమే పురుగుమందులను వాడాలని అన్నారు. పురుగుమందు కొన్నప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీఈవో వి సతీష్ వ్యవసాయ మండలి సభ్యులు మరియు పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలకై గంగానమ్మకు ప్రత్యేక పూజలు



నూజివీడు, అక్టోబర్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నరకాసురుడి నుండి ఈ సృష్టిని కాపాడిన జగన్మాత ఈ జగన్నాసురుడి నుండి నవ్యాంధ్రను కాపాడాలని కోరుతూ నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 12వ వార్డులో గంగానమ్మకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెలుగు మహిళలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న ఆయురారోగ్యాలతో నిరపరాదిగా విడుదల కావాలని ప్రజల అండదండలు జగన్మాత ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్ళుగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు గారు, 12వ వార్డు కౌన్సిలర్ తిరుమలశెట్టి లక్ష్మీ సాధన స్రవంతి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాణ కార్యదర్శి గద్దె రఘుబాబు, టిడిపి నాయకులు తిరుమలశెట్టి ప్రదీప్, వండేకారి రంగారావు, తలపంటి రాజశేఖర్, దేవినేని కిషోర్, స్వర్ణ, జాలాది సుధారాణి, ఆకుల కుమారి, గోగినేని మధు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి :ఎంపీడీవో ఉమాదేవి



ఉయ్యూరు, ప్రజా పాలన, అక్టోబర్19: మండలంలోని గండిగుంట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం గురువారం జరిగింది. ప్రతి ఒక్కరికి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా వైద్యము అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో విమాదేవి తెలిపారు. మందులు అవసరమైన స్కానింగ్ లు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. శిబిరంలో ప్రత్యేకంగా కంటి వెలుగు లో భాగంగా ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు చేయటంతో పాటు దృష్టి లోపాలు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కళ్ళజోళు ు ఇవ్వటం జరుగుతోందని అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని శుక్లాలు ముదిరిపోయి , కంటికి సంబంధించిన ఇతర జబ్బులు ఏమైనా ఉన్నచో వారిని ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుందని, డాక్టర్ శ్వేతతెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, డాక్టర్ నాగ వజ్ర కుమార్ ,డాక్టర్ దీప, డాక్టర్ రాకేష్ అనిల్ డాక్టర్ శివరామకృష్ణ, సిడిఓ వెలివెల రాజేశ్వరి, టెక్నీషియన్ దుర్గాభవాని, ఎంపిడిఓ విమ దేవి, ఎమ్మార్వో మస్తాన్ రావు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన మాజీ సమన్వయ కర్త సిఈసి సభ్యులు డాక్టర్ కొత్తకోట సోమశేఖర్ రెడ్డి



శ్రీ సత్య సాయి అక్టోబర్ 19 ప్రజాపాలన న్యూస్: అనంతపురం జిల్లా కేంద్రంలోని కేటీఆర్ కన్వెన్షన్ హాల్ నందు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ ,జిల్లా ఇన్ చార్జ్ మంత్రి వర్యులు, ఎనర్జీ, ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు మైన్స్ %ు% జియాలజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన "సామాజిక న్యాయ బస్సు యాత్ర - వై.ఏ.పి.నీడ్స్ జగన్" కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్ అనంతపురం, సత్యసాయి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ పరిశీలకులు, వివిధ చైర్మన్ల తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డాక్టర్ సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సామాజిక న్యాయ బస్సు యాత్ర ను జయప్రదం చేసే విధంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మొదట శింగనమల నియోజకవర్గం నుండి ప్రారంభించి ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోనూ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వాటికి సంబంధించిన ఏర్పాట్లను ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలో చేస్తూ ఉమ్మడి జిల్లాలో గల ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి పాల్గొనాలన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే విధంగా ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయం ఆసన్నమైంది కనుక ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 20,అక్టోబరు 2023

## ఇంటి సమస్య తీరేదెన్నడో...!

రాష్ట్రంలో ఇళ్ళ సమస్య తీవ్రంగా ఉన్నది. కేవలం పేదలకు మాత్రమే కాదు. మధ్యతరగతి ప్రజలకు కూడా ఇంటి నిర్మాణం అనేది తీవ్ర సమస్యగా మారింది. ముఖ్యంగా భూముల రేట్లు విపరీతంగా పెరగటంతో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చింది. 2018 నాటికి ఆంధ్ర ప్రదేశ్ పట్టణాలలో సొంత ఇళ్ళు గల వారు 43.3 శాతం, అద్దెలకు వుండేవారు 49.9 శాతం, ఇతరులు 6.8 శాతం ఉన్నారు. రాష్ట్ర ప్రజానీకంలో దాదాపు సగం మంది సొంత ఇళ్ళు లేనివారని అర్ధం అవుతున్నది. పట్టణాలలో 36,54,000 కుటుంబాలు ఉన్నాయి. దీని ప్రకారం చూసినా 18,23,346 కుటుంబాలకు సొంత ఇళ్లు లేవు. వీరందరికీ గృహాలు నిర్మించాలంటే మన రాష్ట్రంలో 18,23,346 ఇళ్లు కావాలి. కాని ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పిఎంఎవై-యు) పథకం కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిన ఇళ్లు16,84,502. అందులో నిర్మించ తలపెట్టినవి 13,92,855. నిర్మించ తలపెట్టిన గృహాలకుగాను కేంద్ర ప్రభుత్వం మొదటి కిస్తీగా రూ. 4032 కోట్లు విడుదల చేస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2556 కోట్లు విడుదల చేసి మిగిలిన రూ. 1476 కోట్లు దారి మళ్ళించిందని, ఈ రూ. 1476 కోట్లుతో బాటుగా రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 885 కోట్లు తక్షణమే విడుదల చేయాలని పిఎంఎవై అధికారులు కోరినట్లుగా 'మింట్' పత్రిక (27.10.2022) తెలియజేసింది. ఇవి ఎప్పటికి పూర్తవుతాయో చూడాల్సిందే.ఇదిలా ఉండగా, మన రాష్ట్రంలో 21.76 లక్షల ఇళ్ళ నిర్మాణాలు చేపట్టామని, అందులో 7.43 లక్షల ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సామర్లకోట సభలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిందే 16,84,502 అయితే, అందులో నిర్మించ తలపెట్టినవే 13,92,855. అయితే రాష్ట్రంలో 21.76 లక్షల ఇళ్ళు నిర్మాణాలు చేపట్టామని చెప్పటం ఆలోచించాల్సిన విషయమే. కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకన్నా సుమారు 4.92 లక్షల ఇళ్ళు అదనంగా నిర్మిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి చెప్పారు. అదనంగా నిర్మించే ఈ ఇళ్ల ఖర్చును కేవలం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదా అన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెప్పాలి.ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా 21.76 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్ధిదారులకు అందిస్తే రాష్ట్రంలో అందరికీ సొంత ఇళ్లు లభిస్తాయి. అయితే ఈ ఇళ్ళ నిర్మాణం కేవలం పేదలకు ఉద్దేశించినది మాత్రమే. రాష్ట్రంలో అన్ని పట్టణాలలో మధ్యతరగతి వారు అద్దెకు ఉంటున్నారు. మధ్యతరగతి వారికి ఇళ్లు నిర్మించటం లేదు. గతంలో హౌసింగ్ బోర్డు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు గృహ నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టినప్పుడు అల్పాదాయ వర్గాలకు ఎల్ఐజి పేరుతో, మధ్య ఆదాయ వర్గాల వారికి ఎమ్ఐజి పేరుతో, అధిక ఆదాయ వర్గాలకు హెచ్ఐజి పేరుతో స్థలాలు కేటాయించటం, ఇళ్ళు నిర్మించటం చేసేవి. నేడు మధ్య ఆదాయ వర్గాల వారికి, అధిక ఆదాయ వర్గాల వారికి ఇళ్ళు లేదా ఇళ్ళ స్థలాలు కేటాయించటం లేదు. రియల్ ఎస్టేట్ విపరీతంగా పెరగటంతో మధ్యతరగతి వర్గం స్థలం కొని ఇళ్ళు నిర్మించుకోలేక అపార్టుమెంట్లు కొనుక్కుంటున్నారు. వాటి ధరలు కూడా విపరీతంగా పెరగటంతో పట్టణాల శివారు ప్రాంతాలలో నిర్మించే అపార్టుమెంట్లు తక్కువ ధరకు దొరుకుతాయని శివారు ప్రాంతాల వైపు వెళ్తున్నారు. కొంత మందికి అవి కూడా అందుబాటులో ఉండటంలేదు. నేడు మధ్యతరగతి వారు కారు కొనగలరు. కాని, స్థలం కొని ఇల్లు నిర్మించుకొనే పరిస్థితి లేకుండా పోయింది. ఇల్లు ఎలా ఉండాలి అనే అంశంపై అనేక కేసులలో సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది. 1996లో "చిమేలీ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్" కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం "నివాస హక్కు (రైట్ టు షెల్టర్) అంటే కేవలం శరీరానికీ, అవయవాలకు మాత్రమే నివాసం కాదు. సగటు మనిషి మానసికంగా, శారీరకంగా మేధోపరంగా, తాత్వికంగా ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా ఉండాలి. నివాస హక్కు అంటే ఆ నివాసం మనిషి జీవించేందుకు వీలైన ప్రదేశం, చక్కని నిర్మాణం, పరిశుభ్రమైన పరిసరాలు, తగినంత గాలి, వెలుతురు, స్వచ్ఛమైన నీరు, విద్యుత్, మురుగునీటి పారుదల సౌకర్యం, మిగిలిన ఇతర సౌకర్యాలు (రహదారులు లాంటివి) ఉండి, వారు తమ రోజువారీ వృత్తులు చేసుకునేటందుకు అనువుగా ఉండటం' అని వ్యాఖ్యానించింది. అంతే కాకుండా ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషికి మానసికంగా, శారీరకంగా మేధోపరంగా, తాత్వికంగా ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా శాశ్వత నివాసం ఉండాలని, ఇది కల్పించటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేసింది.కొన్ని కోర్టు తీర్పులను బట్టి మనం ఈ విషయాలను నిర్ధారించవచ్చు. నివాస గృహాలను కేటాయించడం ప్రభుత్వంలో ఉన్న పార్టీల భిక్ష కాదు. నివాసం పొందటం ప్రజల హక్కు. గృహ వసతి కల్పించడమంటే ప్రభుత్వంలో ఉన్న వారికిష్టమైన రీతిలో నిర్మించడం కాదు. కుటుంబం జీవించేందుకు తగిన ప్రదేశంలో, చక్కని నిర్మాణంతో ఇల్లు నిర్మించాలి. సరిపడినంత ఇల్లు ఉండాలి. అంటే కుటుంబానికి కనీసం 120 చ.గజాల స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలి. పరిశుభ్రమైన పరిసరాలు, తగినంత గాలి, వెలుతురు, స్వచ్ఛమైన నీరు, విద్యుత్, మురుగు నీటి పారుదల, రహదారులు కల్పించాలి. విద్య, వైద్యం లాంటి సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలి. తమ ఉపాధికి వీలైనంత దగ్గరగా ఉండాలి. నివాస గృహం కేటాయించడం వలన ఉపాధి కోల్పోకూడదు.వీటన్నింటిని తుంగలో తొక్కి మన ప్రభుత్వాలు కేవలం 25 చ.మీ.లలో ఇరుకు గదులు నిర్మించి ఇస్తున్నాయి. పాత మురికి వాడల నుంచి జనాన్ని తరలించి నూతన మురికి వాడలను తయారు చేస్తున్నాయి. పేదలకు అపార్టుమెంట్లు నిర్మించి ఇళ్లు కేటాయిస్తున్నారు. వీటి వలన అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిలో కొన్ని ముఖ్య సమస్యలు... ప్రతి వ్యక్తికీ వ్యక్తిగత అవసరాలు ఉంటాయి. ఇంట్లో నివాస స్థలం చిన్నది కావటంతో ఎదిగే పిల్లలు ఉన్న కుటుంబంలో తల్లిదండ్రులకు గోప్యత ఉండటంలేదు. ప్రభుత్వాలు నిర్మించి ఇచ్చే అపార్టుమెంట్లకు లిఫ్టు సౌకర్యం ఉండదు. దానితో పైఅంతస్తులలో ఉండేవారు పైకి కిందకు దిగటం ఇబ్బంది అవుతున్నది. ప్రభుత్వాలు నిర్మించి ఇచ్చే అపార్టుమెంట్లకు అసోసియేషన్లు లేవు. దాని నిర్వహణ ప్రభుత్వ యంత్రాంగం చేతిలోనే ఉంటుంది. దీనితో ప్రతిదానికి స్థానిక అధికార యంత్రాంగం మీద ఆధారపడవలసి వస్తున్నది. వాటర్ ట్యాంక్ క్లీనింగ్, డ్రైనేజి సమస్యలు, మంచినీటి సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని వ్యక్తులుగా పరిష్కరించుకోలేరు. అపార్టుమెంట్‌లో ఉన్న వారందరూ ఉమ్మడిగా పరిష్కరించుకోవాలి. ఈ అపార్టుమెంట్ ఇచ్చేదే పేదలకు. ఇల్లు ఇచ్చినంత మాత్రాన వారు వెంటనే ధనవంతులైపోరు. నెలనెలా మెయింటెనెన్స్ చెల్లించగలిగే స్తోమత కూడా వారిలో చాలామందికి లేదు. మంచి నీటి కోసం 3, 4 అంతస్తుల నుండి కిందకుదిగి మంచి నీరు పట్టుకొని ఆ బరువుతో మరల అన్ని అంతస్తులు ఎక్కవలసి వస్తున్నది. ఇది చాలా ఇబ్బందికరంగా తయారయింది. మున్సిపల్ వాటర్ వచ్చిన సమయంలోనే మోటారు ద్వారా 4 అంతస్తులపైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుకు నీరు ఎక్కిస్తారు. మోటారు చెడి పోయినా, లేక మధ్యలో ట్యాంకులో నీరు అయిపోయినా, వాడుక నీటికి కూడా అన్ని అంతస్తులు దిగి నీటిని పైకి మోసుకు పోవలసిందే. ఇప్పటికీ కొంతమంది పేదలు వంటకు, లేదా నీళ్లు కాచుకోవటానికి కట్టెల పొయ్యి మీద ఆధారపడేవారు ఉన్నారు. ప్రభుత్వాలు నిర్మించి ఇచ్చే అపార్టుమెంట్లలో కట్టె పొయ్యి పెట్టుకునే అవకాశంలేదు. కొంతమంది నెలనెలా గ్యాస్ కొనుక్కునే స్థోమత లేనివారుకూడా ఉన్నారు. వారి పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ప్రభుత్వాలు నిర్మించి ఇచ్చే అపార్టుమెంట్ల నిర్మాణం నాశిరకంగా ఉండటంతో పైఅంతస్తుకు నిర్మించిన శ్లాబు కారటం. వాటర్ ట్యాంకులు కారటం జరుగుతున్నది. వీటి రిపేరు వారికి పెద్ద సమస్యగా మారింది. పేదవాడు తన పనికి ఉపయోగపడక పోయినా ప్రభుత్వాలు నిర్మించి ఇచ్చే అపార్టుమెంట్లకు వెళ్ళవలసిందే. దీంతో కొంతమందికి ఆ ఇళ్లు తమ పనికి ఆటంకంగా తయారవుతున్నాయి. రోడ్లు విశాలంగా వదిలినప్పటికీ ఆ అపార్టుమెంట్లలో జీవనం ఆధునిక మురికివాడలను తలపిస్తున్నాయి.

# దళిత బహుజనులే దేశానికి ఊపిరి

భారతదేశం ఈనాడు వస్తు కొనుగోలు వికసిత సామర్థ్యంలో మునిగి తేలుతుంది. వస్తువులు అమ్మడంలో మాత్రం బాగా వెనుకబడి ఉంది. దీనికి కారణం ప్రపంచీకరణంలో విస్తరిల్లుతున్న వస్తు వ్యామోహ జీవన సంస్కృతి. ఎవరైతే వస్తువులు విరివిగా కొంటున్నారో వారికి వస్తువులు అమ్మాలనే భావన కలుగుట లేదు. కారణమేమిటంటే మనకి చైనా వలె, జపాన్ వలె, మన వస్తువులు ప్రపంచీకరణ చేయాలనే భావన కలుగుట లేదు. ఆ భావ ప్రేరణ కూడా భారతదేశ ఆర్థికాభివృద్ధికి మూలం అవుతుంది. వ్యాపార, వికాన, సాంస్కృతిక అధ్యయన కేంద్రాలు పెరగాలి. "ఒక మహిళ మొత్తం జీవితంలో నేను ఎన్ని వస్తువులు కొంటున్నాను? దీనిలో నా ఉత్పత్తి సామర్థ్యం ఏమైనా ఉందా?" అని ప్రశ్నించుకోగలగాలి. ఉత్పత్తి అనేది ఒక సాంకేతిక జీవన క్రియ. ఉత్పత్తిలో ఆనందం ఉంది. నేత నేసే స్త్రీలో ఒక చిరునవ్వు కన్పిస్తుంది. ఈ రోజు కంచి, ఉప్పాడ, ధర్మవరం వంటి ప్రాంతాలలో నేయబడిన చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందడానికి కారణం ఉత్పత్తి సామర్థ్యం. ఉత్పత్తి సౌందర్యం. కంచి చీర కంటే కూడా ఉప్పాడ, గద్వాల చీరలలో సొగసు ఎక్కువగా ఉంది. అంటే ఒక వస్తువును తయారు చేయడంలో శిల్ప రహస్యాలు కనిపెట్టాలి. దేశ జనాభాకి తగ్గట్టుగా ఉత్పత్తి సామర్థ్యం భారత దేశంలో పెరగటం లేదు. మన జనాభాకు ప్రతీ సంవత్సరం ఒక కోటీ నలభై లక్షల మంది అదనంగా చేరుతున్నారు. ఈ సంఖ్య ఆస్ట్రేలియా మొత్తం జనాభాకి సమానం. అంటే మనం జనాభాను ఉత్పత్తి చేస్తున్నంతగా సంపదను ఉత్పత్తి చేసుకోలేకపోతున్నాం. జనాభాకి తగిన ఆహార ధాన్యల పెరుగుదలను కూడా మనం విస్తృతి చేసుకోలేక పోతున్నాం. మనం పౌష్టికాహారానికి సంబంధించిన ధాన్యాలను తక్కువగా పండించి పౌష్టికేతర ధాన్యాలను ఎక్కువగా పండిస్తున్నాం. జొన్నలు, సజ్జలు, ఒరిగలు, కొర్రలు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర, మెంతులు వంటివి తక్కువగా పండించుకుంటున్నాం. దానివల్ల మనం సరైన ఎగుమతులు చేసుకోలేకపోతున్నాం. భారతదేశంలో ఎగుమతి సామర్థ్యం తక్కువగా ఉంది. దిగుమతి సామర్థ్యం ఎక్కువగా ఉంది. నిజానికి మనిషికి వస్తు కాంక్ష పెరిగింది. ఈ విషయాన్ని యు.పి.ఐ. మనకు వివరిస్తుంది. యు.పి.ఐ. అంటే 'యునైటెడ్ పేమెంట్ ఇంటర్‌ఫేజ్' అని అర్థం. ఈ సౌకర్యం వల్ల గ్రామాల నుంచి ఎక్కువ వస్తు కొనుగోలు జరుగుతున్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. అంటే గ్రామాలు డిజిటల్ పేమెంట్స్‌లలో ఆసక్తిగా ఉండుటకు కారణం పట్టణాలకు ప్రయాణం కష్టతరం కావడం, అక్కడి షాపులలో వస్తువులకు కూడా అధిక రేట్లు ఉండటం, చూపుడు వేలుతోనే పని అయిపోవడం, బ్యాంకులలో డబ్బుల కోసం గంటలు గంటలు నిలబడే బాధ తగ్గడం, తమ ఫోన్ నుంచి ఆన్‌లైన్ పేమెంట్స్ తోటే అవతల వారికి డబ్బులు చేరడం చాలా సులువై ఉన్నది. అందువల్ల డబ్బులు పంపే విధానం, వస్తువులు కొనే విధానము, వస్తువు ఇంటికి చేరే విధానం అన్నీ సులువుగా ఉన్నాయి. అందువల్ల యు.పి.ఐ. విధానం విస్తృతి చెందుతున్నది. నిజానికి ఇప్పుడు భారతదేశ గ్రామీణ వ్యవస్థలో ఉత్పత్తిని పెంచవలసిన చారిత్రక బాధ్యత మన ముందుకు వచ్చింది. దీనికి దళిత, బహుజన స్త్రీలలో ఉండే ఉత్పత్తి సామర్థ్యాన్ని గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సహించడం ద్వారానే ఈ గ్రామీణ పారిశ్రామిక విధానం అభివృద్ధి చెందుతుంది. దేశంలో స్త్రీల నుండి వస్తున్న ఉత్పత్తులు చూస్తే తివాచీలు, శాండిల్ ఉడ్, నూనెలు, సబ్బులు, చేనేత వస్త్రాలు, విత్తనాలు, ఎర్ర చందనం, బేరింగ్‌లు, ప్రత్తి, రసాయనాలు, ఫలాలు, కూరగాయలు, పసుపు, కాఫీ గింజలు, శిల్కు చీరలు, గ్రుడ్లు, గ్రానైట్, శాస్త్ర పరికరాలు, సంగీత వాయిద్యాల విడి భాగాలు, బిస్కెట్లు, బాస్మతి రైస్, అల్లిక వస్త్రాలు, కలంకారీ వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు వీటన్నిటినీ ప్రపంచ దేశాలు భారతదేశం నుంచి కోరుతున్నాయి. అయితే మనం ప్రపంచ దేశాలకు అందించలేక పోతున్నాం. ముఖ్యంగా లండన్, కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలలో చైనా వస్తువుల కంటే భారతదేశ వస్తువులే ఎక్కువగా ఇష్టపడతారు. అందుకే అంబేద్కర్ వస్త్రోత్పత్తిలో కులాన్ని నిర్మూలించాలని చెప్పారు. ఎందుకంటే దళిత బహుజన స్త్రీలలో కళా, శ్రమ సమ్మిశ్రితంగా ఉంటాయి. దళిత స్త్రీలు తమ శిల్ప నైపుణ్యాన్ని ప్రతీ ఉత్పత్తిలోనూ కనబరుస్తారు. మార్కెటీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ వారి ఉత్పత్తులను ఎగుమతి చేసే యంత్రాంగానికి అవరోధాలు కల్పిస్తున్నాయి. నిజానికి అరిశెలు, బూరెలు, జంతికలు, చెక్కలు, కజ్జికాయలు, పాల తాలికలు, జీడిపప్పు పాకాలు, మినపుండలు, వేరుశనగ ఉండలు, మురుకులు, సాకి ఇవన్నీ చేయటంలో దళిత స్త్రీలు సిద్ధహస్తులు. అయితే స్వగృహ వ్యాపార సంస్థలు వీరి చేతులలో లేవు. వీరు కూలీలుగానే పనిచేస్తున్నారు. ఈస్ట్ గోదావరిలో పూత రేకులు, పచ్చళ్ళు, మామిడి తాండ్ర, కొబ్బరి లౌజులు చేసే స్త్రీలు కూడా దళితులే. అయితే వారు కూలీలుగానే పనిచేస్తున్నారు. వారి చేతులకు రంధ్రాలు పడుతున్నాయే కానీ వారి చేతుల్లో డబ్బులు పడుటలేదు. అదే అంబేద్కర్ చెప్పినట్టు వస్తు ఉత్పత్తి యజమానులుగా దళిత స్త్రీలు ఎదిగినప్పుడే వారు ప్రపంచ మార్కెట్టులో భాగస్వాములు కాగలుగుతారు. అందుకే ప్రభుత్వాలు కులాధిపత్య భావాలు వదలి పెట్టి దళిత బహుజన స్త్రీలు ప్రపంచ మార్కెట్టులో తమ వస్తువులు అమ్మగలిగిన స్థాయికి వారికి 50% రాయితీలు కల్పించి, ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయవలసివుంది. దళిత స్త్రీల పరిస్థితి ఇలావుంటే వారి పిల్లల పరిస్థితి ఇంకా దారుణంగా వుంది. వారిని బాలకార్మికులుగా హోటళ్ళలో, సినిమా హాళ్ళల్లో, బేకరీల్లో, గనుల్లో, గాజు ఫ్యాక్టరీలలో, వజ్రాల కోతల్లో వాడుతూ ఉన్నారు. దాని వల్ల వారు నిరక్షరాస్యులు అవుతున్నారు. ఇంతవరకు మనం 40% మందికి అక్షరాలు నేర్పలేకపోయాము. ఎక్కువ మంది గ్రామాలలోని స్త్రీలు నిరక్షరాస్యులు కావడం వల్ల కూడా ఉత్పత్తి సామర్థ్యంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. వయోజన విద్యలో 100% మనం సాధించకుండా పిల్లలకు ఇంగ్లీషు విద్య బోధించడం ద్వారా తల్లులకి పిల్లలకి మధ్య దూరం పెరుగుతుంది. దాని వల్ల ఆన్‌లైన్‌లో పిల్లలు కొనే వస్తువుల గురించి కూడా తల్లులకు తెలియడం లేదు. అందువల్ల వీరికి ఉపయోగపడే వస్తువులే కాక వీరికి ఉపయోగపడని వస్తువులు కూడా కొనుగోలు చేస్తున్నారు. ఇంటిలోని డబ్బులు వ్యర్థం చేస్తున్నారు. ఉదాహరణకి శక్తినిచ్చే ఆహార పదార్థాలైన బాదం పప్పు, జీడిపప్పు, ఖర్జూరం, తేనె వంటివి కాకుండా బర్గర్లు, పిజ్జాలు వంటివి తెప్పించుకుంటున్నారు. అయితే వీటిలో ఎక్కువగా కల్తీ వస్తువులు, నాసిరకం పదార్థాలతో చేసినవి రావడం వంటివి కూడా వీరు గుర్తించలేకపోతున్నారు. ఈ నాసిరకం ఆహార పదార్థాలలో కూడా ప్లాస్టిక్ కవర్లలో రావడం వలన మరింత ప్రమాదం ఏర్పడుతుంది. ఈ కల్తీ ఆహార పదార్థం వల్ల గుండె, కాలేయం, మూత్ర పిండాలు, చర్మ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పదార్థాల వల్ల ఎంతో మంది యువతీ యువకులకు జీర్ణాశయాలకు రంధ్రాలు పడి, అల్సర్లకు గురవుతున్నారు. ముఖ్యంగా హోటళ్ళు, రెస్టారెంట్లు, స్వీట్ హోమ్‌లలో కల్తీ పిండి, కాచిన నూనె వాడటం వల్ల వివిధ రకాల క్యాన్సర్లు వ్యాపిస్తాయి. నిజానికి 2016-17లో 8.3% శాతంగా ఉన్న ఇండియా జి.డి.పి. వృద్ధిరేటు 2019-20లో 3.9% శాతానికి దిగజారిపోయింది. దీనికి కారణం సంఘటిత అసంఘటిత రంగాలన్నింటినీ ప్రభుత్వం దెబ్బతీస్తూ వెళుతోంది. నిజానికి ఈ రోజు సేవారంగంలో అంతర్జాతీయ బ్రాండ్లుగా నిలిచిన అమెజాన్, ఫేస్‌బుక్, గూగుల్ వంటివి. అమెరికాలో పుట్టి దేశ దేశాలు విస్తరించాయి. ఆ ఉత్పత్తులు కొనడంలో భారతదేశం ముందుంది. కానీ ఆ ఉత్పత్తుల నాణ్యత తగ్గిపోయింది. అయితే భారతదేశం ఎందుకు ఉత్పత్తులను పెంచుకోలేక పోతుంది? ఆయా దేశాలలో కులతత్వం లేకుండా ప్రావీణ్యతను బట్టి, ప్రాధాన్యతను బట్టి అందరికీ అవకాశాలు కల్పిస్తున్నారు. కానీ మన దేశంలో కులం, మతం, వర్గం ఉత్పత్తి సామర్థ్యాన్ని వెంటాడుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో వ్యవసాయ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, సేవారంగం, చిన్న కమతాలు దెబ్బతింటూ వెళుతున్నాయి. దీనికి కారణం పాలకవర్గం, పెట్టుబడిదారీ వర్గం అవినీతి ఊబిలోకి కూరుకుపోవడమే. భారతదేశంలో దళితుల ఉత్పత్తి క్రమాన్ని దెబ్బతీయుట వలనే జి.డి.పి. పడిపోయింది. ఎందుకంటే దళితులు నిజాయితీ గల శ్రామికులు. వారు నాటువేసిన, కోత కోసిన, కలుపు తీసిన, ఇది మా పొలం అని అనుకొని చేస్తారు. నిజానికి మినుము ఏరడం, పెసర కొయ్యడం, ప్రత్తి తియ్యడం, ఎండు మిరపకాయలు కోసి కల్లంలో వెయ్యడం ఇవన్నీ నైపుణ్యంగా చేసేది దళిత స్త్రీలే. దళిత స్త్రీలకు వెన్నుపూస బలం ఎక్కువ. వారు పనిలో అలసిపోరు. నిజానికి ధర్మవరం, కంచి, ఈపురుపాలెం, వేటపాలెం, జాండ్రపేట, పందిళ్ళపల్లెలో దేవాంగులు పద్మశాలిలకే నేత పనులు పరిమితం చేశారు. ప్రాచీన కాలంలో దళితులే సొగసైన నేతగాళ్ళు. వీరిని నేత నుంచి తప్పించి కోతకు నెట్టారు. మొదట సముద్రంలో చేపలు పట్టింది దళితులు. తరువాత చేపలు పట్టే వారికి వేరే పేర్లు పెట్టారు. నిజానికి దళితులను ఉత్పత్తి రంగాల నుండి నెట్టివేసే పెద్ద ప్రయత్నం వందల సంవత్సరాలుగా జరిగింది. వ్యాపార రంగం నుండి కూడా దళితులను నెట్టివేశారు. మరో ప్రక్క దళితుల చేతిలో ఉన్న తోళ్ళ పరిశ్రమను అగ్రకులాలు స్వాయత్నం చేసుకున్నారు. అయినప్పటికి దళిత స్త్రీలు ఈనాడు మొత్తం సామాజిక శ్రమలో ఎనభైశాతం భారాన్ని మోస్తూ జాతీయ ఆర్థిక రంగాన్ని పరిపుష్టంగా చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రముఖపాత్ర వహిస్తున్న దళిత స్త్రీలు ఆనకట్టలు, భవనాలు, రోడ్ల నిర్మాణాల్లో కూడా తమ శ్రమను ధారపోస్తున్నారు. బట్టల మిల్లులు, బీడి పరిశ్రమ, సిమెంటు ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, క్వారీ పనులు.... ఇలా ఎన్నో రంగాల్లో దళిత స్త్రీలు పనిచేస్తున్నారు. ఒక వైపు ఇలా శ్రమిస్తూ కూడా మరోవైపు గృహ జీవనానికి సంబంధించిన పిల్లల పోషణ, సుదూర ప్రాంతాల నుండి కట్టెలు కొట్టి మోసుకురావడం, నీళ్ళు తేవడం వంటి పనులన్నీ దళిత స్త్రీలు చేస్తున్నారు. అందువల్లే మొత్తం భారతీయ "శ్రామిక శక్తి"లో దళిత స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారనేది సామాజిక ఆస్తిక వాస్తవం. దళిత స్త్రీల సాంఘిక శ్రమ ఏవిధంగా భారత దేశ నిర్మాణానికి తోడ్పడుతుందో గమనిస్తే, భారతీయ సమాజం దళిత స్త్రీలకు ఎంతగా ఋణపడి వుంటుందో మనం అర్థం చేసుకోగలం. అప్పుడే దోపిడి వర్గం ఈ స్త్రీలకు ఎంతగా కృతజ్ఞత చూపాలో కూడా మనకు అవగతమౌతుంది. ప్రధానంగా వ్యవసాయ కార్మికులైన దళిత స్త్రీలు ఇంకా ఊరి బయట పూరి గుడిసెల్లో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పోషకాహార లోపం వలనే కాక సంతానం కలిగే క్రమంలో కూడా వారు బలహీనులౌతున్నారు. అయితే ఈనాడు దళిత బహుజన ఉత్పత్తి శక్తులు అయిన స్త్రీలకు సరైన పారిశ్రామిక అవకాశాలు కల్పిస్తే తప్పకుండా దళిత స్త్రీలు పెద్ద ఎత్తున భారతదేశం యొక్క ఆర్థిక సంపద పెంచడానికి కారకులౌతారు. ఇకపోతే ఐక్యరాజ్య సమితి ప్రకటించిన 2023 ప్రపంచ జనాభా నివేదిక ప్రకారం, ఇండియా జనాభాలో 0-14 ఏళ్ళ వయస్సుగల వారు 25%, 10-19 ఏళ్ళ వయస్సు గల వారు 18 శాతం, 10-24 ఏళ్ల వయస్సు గల వారు 26 శాతంగా ఉన్నారు. 15-24 ఏళ్ళ వయస్సు గల వారు 25.4 కోట్లు. మొత్తానికి చూస్తే భారతదేశ జనాభాలో 68 శాతం మంది 15-64 ఏళ్ళ వయస్సు గల వారని, కేవలం 7 శాతం ప్రజలు మాత్రమే 65 ఏళ్ళ వయస్సు పైబడిన వాళ్ళని ఈ నివేదిక చెబుతోంది. ఇండియా జనాభాలో 50 శాతం ప్రజలు 25 సంవత్సరాల వయస్సు లోపు వారు. కనుక ఈ దేశానికి గల యువశక్తి ఓ గొప్ప సదవకాశం. ఈ యువ శక్తిని ఆర్థిక ప్రగతి పథంలో నడిపించగల్గినట్లైతే ఈ దేశం అద్భుతాలు సాధిస్తుంది. విద్య, వైద్య-ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెంచడం ద్వారా యువతకు నాణ్యమైన ఉద్యోగ కల్పన ముఖ్యంగా బాలికలకు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా భారతదేశం ఉజ్వల భవిష్యత్తును సాధించ వచ్చునని ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ఇండియా 2023 జనాభా నివేదిక అభిప్రాయపడింది. ఏ దేశమైనా పురోగమించడమంటే అర్థం ఆ దేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక అంతరాలు క్రమేనా నిర్దిష్ట కాల వ్యవధిలో అంతరించిపోవడం. స్త్రీ పురుష వ్యత్యాసాలు లేకుండా సకల జనులకు నిత్య జీవన ఉత్పత్తి రంగంలో సమానావకాశాలు ఏర్పడడం. ప్రజలందరికీ ఒకే తరహా విద్య, విద్యాలయ సౌకర్యాలు ఉండడం. అందరికీ వైద్యం అందుబాటులో ఉండటం. అందరికీ శుభ్రమైన గాలి, నీరు, వెలుతురు, పరిశుభ్రమైన వాతావరణం గల నివాసం లభ్యమవటం. ఉపాధి కల్పనా బాధ్యతలు సామాజిక, ప్రణాళికా బద్ధంగా ఉన్నత ప్రమాణాల, ప్రాధాన్యతల సమాహారంగా సమకూరడం. ఇకపోతే భారత దేశంలో సామాజిక ఆర్థిక పరిపుష్ఠి జరగాలంటే తప్పకుండా మనం అన్ని శ్రేణులను ఉత్పత్తి రంగంలోకి ఆహ్వానించాలి. నూతన పారిశ్రామిక వ్యవస్థను చైనా వలె అభివృద్ధి చేయాలి. కొన్ని విషయాలలో చైనాను, జపాన్‌ను ఆదర్శంగా తీసుకోవడంలో తప్పులేదు. ఏదైన నిజాయితీ గల శక్తి భారతదేశ స్త్రీల దగ్గర ఉంది. స్త్రీలను కుల వివక్షతతో చూడకూడదు. స్త్రీలు మాతృస్వామిక జీవన వ్యవస్థలను కలిగిన గొప్ప శక్తులు. వారికి స్వార్థం ఉండదు. పాలక వర్గాలు అవినీతి ఊబి నుండి బయటకు వచ్చి, భారత సామాజిక ఆర్థిక వ్యవస్థను పరిపుష్ఠం చేసుకోవాల్సి ఉంది. అందుకే "అంబేద్కర్ కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేరు, ఒక నీతిని నిర్మించలేరు" అన్నారు. సామాజిక ఆర్థిక విప్లవాలు పరస్పర సంబంధితాలు. పరస్పర ప్రేరకాలు, పరస్పర స్ఫోరకాలు, అంబేద్కర్ ఆర్థిక సమతా మార్గమే దేశానికి విముక్తి మార్గం.



డాక్టర్ కత్తి పద్మారావు.

## బాబు అరెస్టుతో జగన్ రెడ్డి ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి.) :రాష్ట్రంలో జగన్ ఆడుతున్న వికృత క్రీడకు త్వరలోనే ప్రజలంతా ఏకమై చెక్ పెట్టబోతున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నరసరావుపేట 11వ వార్డులో 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ తప్పుడు కేసులు,తప్పుడు ఆరోపణలతో 40 రోజులుగా చంద్రబాబును జైల్లో పెట్టారన్నారు.చంద్రబాబు బయటికొస్తే తమకు శంకరగిరి మాన్యాలు తప్పవని జగన్ రెడ్డి గుర్తించారు.అందుకే కేసును ఆలస్యం చేసి చంద్రబాబును జైల్లోనే ఉంచాలని జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని అన్నారు.40 రోజులుగా ఒక్క ఆధారం కూడా కోర్టులకు చూపించలేదని జగన్ రెడ్డి వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని పోలీసులను పావులా వాడుకుంటున్నారన్నారు.డాక్టర్ల నివేదికను కుటుంబ సభ్యులకు,కోర్టులకు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు.చంద్రబాబును అరెస్టు చేసి జగన్ రెడ్డి పొందుతున్న వికృతానందం ఎన్నో రోజులు ఉండదని గుర్తుంచుకో అని హెచ్చరించారు.భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు వస్తే కేసులు పెట్టడం దేనికి నిదర్శనం అన్నారు.రాజమండ్రిలో అడుగు పెట్టడానికి వీల్లేదని తెలుగుదేశం నేతలకు నోటీసులిస్తున్నారన్నారు.వ్యవస్థల్ని నాశనం చేస్తూ,ప్రజల హక్కుల్ని హరిస్తూ జగన్ రెడ్డి టెర్రరిస్టులా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు.చంద్రబాబును జైల్లో పెట్టిన నాడే వైసీపీ కౌండ్ డౌన్ స్టార్ట్ అయిందని చంద్రబాబుకు ఏదన్నా జరిగితే జగన్ రెడ్డే బాధ్యత వహించాల్సి వస్తుందని డా.చదలవాడ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,క్లస్టర్,యూనిట్ ఇంఛార్జిలు,పట్టణ,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాబుకు మద్దతుగా పోస్ట్ కార్డుల ఉద్యమం



నరసాపురం, అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆదేశాలమేరకు రిక్షా కార్మికులతో పోస్టు కార్డు ఉధ్యమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మీ వెంటే మెముంటాము అంటూ చంద్రబాబుతో నేను అనే కార్యక్రమం ద్వారా ఈ పోస్టు కార్డు ఉద్యమం చేపట్టామని దీనికి ప్రజల్లో విశ్వేశ్వర స్పందన వస్తోందని డాక్టర్ రాజలక్ష్మి తెలిపారు. పోస్ట్ కార్డు పై నారా చంద్రబాబు నాయుడు, స్నేహ బ్లాక్, రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోస్ట్ చెయ్యడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోరా చిన్నాయమ్మ, జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి తాయారు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రులు 5వ రోజు

గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు 5వ రోజు గురు వారం అమ్మవారు పలు దేవలయాలలో వివిధ రూపాలలో దర్శనమించారు

**శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో...**

స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసి యున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానముఃలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ లలిత త్రిపురసుందరీ అవతారంలో దర్శినమిచ్చారు. దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ చందరాల హరిరాంబాబు, కార్యనిర్వహాణాధికారి షణ్యగం నటరాజన్, కమిటీ సభ్యుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

**శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానంలో...**

స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానములో శ్రీధనలక్ష్మీదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, షణ్యగం నటరాజన్, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో...**







గుడివాడలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవలల్లో భాగంగా అమ్మవారు శ్రీ వైష్ణవిమాత అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటి చైర్మన్ దుడ్డు చిన్నా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు),ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల అభివృద్ధికి కృషి చేస్తాం: సంగం డైరీ మేజర్ డాక్టర్ శ్రావణ కృష్ణ



ప్రజాపాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి): ఎస్ ఆర్ పురం మండలం క్షీరసముద్రం వద్దనున్న సంఘం పాల డైరీ వారు అనిమల్ వెల్ఫేర్ స్కీమ్ పదం కింద పాడి రైతులకు రైతుల ఆవులు చనిపోవడంతో వారికి ఇన్సూరెన్స్ 40,000 అందించడం జరిగిందని సంఘం డైరీ మేనేజర్ డాక్టర్ శ్రావణ కృష్ణ అన్నారు. తమిళనాడు రాష్ట్రం అతింజేరి పేట గ్రామానికి చెందిన మునిరత్నం పాడి ఆవు గతంలో మరణించింది.అదేవిధంగా త్యాగపురం గ్రామానికి చెందిన ఢిల్లీ బాబు గతంలో చనిపోయింది. పాడి రైతుల లను ఆదుకోవడమే సంఘం డైరీ ముఖ్య ఉద్దేశంగా భావించి అనిల్ మల్ వెల్ఫేర్ పథకం కింద ఒక్కొక్క రైతుకు 40 వేల రూపాయలు చొప్పున ఇద్దరికీ ఇద్దరు రైతులకు 80 వేల రూపాయలు చెక్కును అందించడం జరిగిందని అన్నారు. పాడు రైతులు అభివృద్ధికి ఎల్లప్పుడు మా సంఘం డైరీ తరుపున సహాయ సహకారాలు అందిస్తాం.అదేవిధంగా సంఘం డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని సంఘం డైరీ మేనేజర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ సూపర్వైజర్ నవీన్ కుమార్, దశరథన్ ,పురుషోత్తం ,మున్నా రామకృష్ణ ,సంగం డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్థత వల్లే రైతాంగానికి ఇక్కట్లు

**తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, అక్టోబర్ 19, ప్రజాపాలన : సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న దుస్థితి ఆవేదన కలిగిస్తోందని, నీటి విడుదల ప్రణాళికలలో ప్రభుత్వ అసమర్థతే ప్రస్తుత సంక్షోభానికి కారణమని, నాడువృథా అని విమర్శించిన పట్టిసీమే నేడు దిక్కయిందని, చంద్రబాబు దార్శనికత మరోసారి నిరూపితమైందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎంతో ముందుచూపుతో, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి, కృష్ణా డెల్టా లో 12.5 లక్షల ఎకరాల ఆయుకట్టును, సస్యశామలం చేసిన ఘనత గత టీడీపీ ప్రభుత్వానిదన్నారు.కృష్ణా నదిలో తగినంత నీరు లేదని తెలిసి నా, సీఎం వైఎస్ జగన్ ఖరీఫ్‌సీజన్ ఆరంభం నుంచే, పట్టిసీమనీటిని ప్రకాశం బ్యారేజ్కు తరలించి, ప్రణాళికబద్ధంగా కాలువలకు నీటిని విడు దల చేసి ఉంటే, ప్రస్తుతం ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. కొమ్ముమూరు కెనాల్ కింద 2.63 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా,మొత్తం కృష్ణా పశ్చిమ డెల్టాలో 5.71 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. కొమ్మ మూరు కెనాల్ పూర్తి ప్రవాహ నీటి సామర్థ్యం 3,500 క్యూసెక్కులని, ఈ సీజన్లో ఏ ఒక్కరోజు కూడా పూర్తి సామర్థ్యంతో, నీరు విడుదల చేయలేదని విమర్శించారు.ఇప్పటికీ చివరి ఆయ కట్టు ప్రాంతమైన పర్చూ రు, చీరాల నియోజకవర్గాల్లో వరి నాట్లు పూర్తిగా ఇంకా వేయలేని దుస్థితి నెలకొందన్న ఆవేదన వ్యక్తం చేశారు. వరిసాగు చేసిన లక్షల ఎకరా లు, సాగునీరు అందకఎండిపోతూ, రైతు కంట కన్నీరు పెడుతున్నారన్నారు.జిల్లాలో మెట్ట భూములు ఎక్కువగా ఉన్న పర్చూరు, అద్దంకినియో జకవర్గాల్లో, రైతులు పంటలు సాగు చేయలేక గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ఈ మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి, ప్రత్యామ్నాయ పంటల సాగుకు, అన్నదాతలకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. చివరి ఆయకట్టులో ఒక్క ఎకరంలోనూ, పంటలు ఎండిపోకుండా, కాపాడాల్సిన బాధ్యత, ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. లేకుంటే రైతులతో కలిసి ఉద్యమించి, సాగునీటిని సాధించుకుంటామన్నారు.


## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్(ఈవీఎంల) మొదటి దశ తనిఖీ ప్రక్రియ(ఎఫ్ ఎల్ సి) పరిశీలించిన జిల్లా కలెక్టర్

మచిలీపట్నం అక్టోబర్ 19 ప్రజాపాలన :కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్లలో ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ గురువారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు పరిశీలించారు.ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ ఎలా కొనసాగుతున్నది, ఏవైనా సమస్యలు ఉన్నాయా ఇత్యాది విషయాలు అధికారులను తనిఖీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ ప్రక్రియలో ఎన్నికల సంఘం నిబంధనలు తూ చ తప్పక పాటించాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల యాక్టివ్ పార్టిసిపేషన్ ఉండేలా చూడాలన్నారు. ఫస్ట్ లెవెల్ చెకింగ్ పర్యవేక్షకులు మరియు డిపిఓ నాగేశ్వర నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎమ్మిగనూరు అభివృద్ధికి ఎటువంటి హామీలు ఇవ్వని ముఖ్యమంత్రి: బీఎస్పీ నాయకులు విమర్శ



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఎమ్మిగనూరుకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు ప్రాంతం అభివృద్ధికి ఎటువంటి హామీలు ఇవ్వకుండానే వెనుతిరిగారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం లక్ష్మీనారాయణ, బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎర్రన్నలు తీవ్రంగా విమర్శించారు.గురువారము విలేకరులతో వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు ప్రాంత రైతులకు, చేనేతలకు, దళితులకు, వెనుకబడిన బీసీ కులాలకు, మహిళలకు ఎటువంటి హామీలు ఇవ్వకుండానే రొటీన్ గా అక్క చెల్లెలు, అవ్వ తాతలకు అంటూ ప్రసంగించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మినూరు సభ నుండి తిరిగి వెళ్ళడం సిగ్గుచేటని వారు విమర్శించారు .ఇది ఎమ్మిగనూరు నియోజవర్గ ప్రజలను అవమానించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మినూరు ప్రాంతంలో తుంగభద్ర నది ఉన్నప్పటికీ రైతులకు పంటలకు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని పంట నష్టం పై స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు ఏం న్యాయం చేస్తామో చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కుటుంబాలకు ఆసరాగా నిలిచే టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి ఎటువంటి హామీ ఇవ్వలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కూడా చేనేతల సమస్యలపై ముఖ్యమంత్రిని అడగలేదని విమర్శించారు.పట్టణ జనాభాలో చేనేతల తర్వాత అధిక సంఖ్యలో ఉన్న దళితులకు ఉపాధి కల్పించే లెదర్ సొసైటీని తిరిగి ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎటువంటి హామీ ఇవ్వలేదని,ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లకుండా దళితుల సంక్షేమాన్ని విస్మరించారని వారు విమర్శించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అత్యధికంగా దాదాపు 80000 ఓటర్లు కలిగిన వాల్మీకులకు శుభ కార్యాలు జరుపుకొనుటకు వాల్మీకి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి పోస్ట్ ఆఫీస్ ఎదురుగా కేటాయించిన దాదాపు 50 సెంట్లు స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు ఎటువంటి హామీ ఇవ్వకుండా స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వాల్మీకులకు మొండి చేయి చూపించారని విమర్శించారు. కేవలం బటన్ నొక్కి నగదును నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేస్తే రాష్ట్రం అభివృద్ధి అయినట్లు కాదని వారు విమర్శించారు. జిల్లాలో వేదవతి ప్రాజెక్టు ,గుర్రావేంద్ర ప్రాజెక్టు, గుండ్రేవుల ప్రాజెక్టు, ఆర్డీఎస్ కుడికాలు నిర్మించాలని, రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు ,రాజధాని నిర్మాణం, అన్ని జిల్లాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారానే దీర్ఘకాలిక అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. వేటగాడు నూకలు జల్లి పక్షులను వలలో వేసుకున్నట్లుగా ఏమీ తెలియని నిరక్షరాసులైన పేద మహిళలకు వివిధ పథకాల పేర్లతో వారి ఖాతాల్లోకి నేరుగా డబ్బులు ఇచ్చి వారి ఓట్లకు ఎరవేసి మళ్ళీ ముఖ్యమంత్రి అవుదామని మళ్లీ రాష్ట్రంలో ఉన్న సంపదను ,ఇసుకను, మైనింగ్ను, కల్తి మద్యంను, అమ్ముకొని ప్రజలను మోసం చేసి పాలన సాగిద్దామని కుట్రలు పందుతున్నారని, ప్రజలకు అన్ని తెలుస్తున్నాయని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని చిత్తగా ఓడించి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠం నుండి దించి వేయడం ఖాయమని వారు పేర్కొన్నారు సమావేశంలో బిఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నాగేష్ పాల్గొన్నారు.



















## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి.-మహాజన సోషలిస్ట్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుట్ల లక్ష్మీనరసయ్య మాదిగ



ఇంకొల్లు(పర్చూరు), అక్టోబర్ 19, ప్రజాపాలన : వచ్చే శీతాకా ల సమావేశాల్లో పార్లమెంట్లో, యస్.సి.రిజర్వేషన్ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, చట్టభద్రత కల్పించాలని, ప్రభుత్వాలు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్ ఫలాలు, సమంగా అన్ని వర్గా లకు అందేవిధంగా వర్గీకరణ చేయాలని,మహాజన సోషలిస్ట్ పార్టీ బాపట్ల జిల్లాఅధ్యక్షులు బుడంగుట్ల లక్ష్మీనరసయ్యమాదిగ డిమాండ్ చేశారు. నవంబర్ 7న తలపెట్టిన చలో హైదరాబాద్, మాదిగల విశ్వరూప మహాసభ మహాపాదయాత్ర కరపత్రాన్ని, ఇంకొల్లు స్టాలిన్ పేట నందు జరి గిన కార్యకర్తల సమావేశంలో ఆవిష్కరించారు.ఛలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కో-కన్వీనర్ పల్లెపోగు నాని మాదిగ, మాదిగ ఉద్యోగులసమాఖ్య జిల్లాఅధ్యక్షులు రమేష్మాదిగ, ఎండ్లూరి ఐజాక్ మాదిగ, కె.ఏలీయ మాదిగ, విజయరాజు మాదిగ, పి.యాతాను మాదిగ, చిన్నామాదిగ, మరియదాసు మాదిగ, ఎమ్మార్పిఎస్, ఎంఇఎఫ్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పి ల నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీలకు వరం




నరసాపురం, అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకం ఒక వరంలాంటిదని యర్రంశెట్టివారి పాలెం గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ అన్నారు. గురువారం నరసాపురం మండలం యర్రంశెట్టి వారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ నాగ ముత్యమాంబ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం ఉపాధిహామీ పథకం కూలీలకు రూ.19 లక్షల రూపాయలు వారి ఖాతాలకు జమచేయడం జరిగిందని ఈ సంవత్సరంలో రూ. 25 లక్షల రూపాయలు విలువగల పని పనులకు పంట బోదులు, పంట కాలువలు, చెరువుల పూడికతీతలకు 47 పని దినాల ప్రతిపాదనలకు గ్రామసభ ద్వారా ఆమోదం తెలపడం జరిగిందని తెలిపారు. గ్రామ సభలో పాల్గొన్న పలువురు స్థానికులు తమకు ఇంటింటికి రేషన్ సరిగా అందడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్యసురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాధ వెంకట నరసింహారావు (బాబులు), ఎంపిటిసి ఆకన శ్రీదేవి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్, సెక్రటరీ రఘురాం, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం




భీమవరం, అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లాలోని చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్ని రాయితీలతో కూడిన అక్రిడేషన్లు మంజూరు చేసేంతవరకు ఐక్యంగా పోరాడుదామని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ రిపోర్టర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరపు సాంబశివ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం భీమవరంలో ఏపీ.ఈ.ఆర్.యు జిల్లా అధ్యక్షుడు తాడి వెంకటరమణ అధ్యక్షతన స్థానిక చంద్రిక ఫంక్షన్ హాలులో ఏపీ.ఈ.ఆర్ యు జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ.ఈ.ఆర్.యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చొప్పవరపు సాంబశివనాయుడు, పి సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ చేయిచేయి కలిపి ముందుకు సాగాలని అన్నారు. జీవో నెంబర్ 38ని సవరించి గతంలో ఇచ్చిన విధంగా ఏపీ టెల్ ఆర్ఎన్ఐ ఉన్న చిన్న పత్రికలకు మూడు నెలలు పేపరు ఫైలింగ్ ఉంటే 1o1 అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని రూల్ ఉందని అందుకు చిన్నపత్రికల ఎడిటర్లు, రిపోర్టర్లు సంబంధిత డిపిఆర్ఓ కార్యాలయంలో అక్రిడేషన్ కార్డులు పొందవచ్చునని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో కూడిన వార్తలు రాయాలని ప్రజలను చైతన్య పరచాలని వారు అన్నారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో వారధిగా పనిచేయాలని ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ.ఈ.ఆర్.యు ఏ రాధాకృష్ణ , కోశాధికారి కోటేశ్వరరావు, హూమయూన్, మురళీకృష్ణ, బుచ్చిబాబు, కుప్పిశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం, కడలి సాయిబాబు, కేసిరెడ్డి మాణిక్య తేజ రావు, గెద్దా అప్పారావు, కేశవ, పలువురు పత్రిక ఎడిటర్లు, రిపోర్టర్లు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించండి

## దేశ రాజధానిలో జంతర్ మంతర్ వద్ద దీక్ష




న్యూఢిల్లీ అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించండి అని దేశ రాజధాని న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద అట్లూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు.అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో అందరి సహకారంతో అక్టోబర్ 18 బుధవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద 10.00 ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దీక్ష నిర్వహించారు. భారత దళిత క్రైస్తవ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్షను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో క్రైస్తవ మతాన్ని స్వీకరించిన దళితులు అభద్రతా భావానికి గురవుతున్నారు. మతం మారినంత మాత్రాన అసమానత, అంటరానితనం పోవడం లేదు. కేవలం కొందరు షెడ్యూల్డ్ కులాల వారు మతం మారడం వల్ల వారి సామాజిక హోదాలో ఎలాంటి మార్పు రావడం లేదు. షెడ్యూల్డ్ కులానికి చెందినవారు మతం మారితే, షెడ్యూల్డ్ కులాలకి దక్కే హోదా మరియు రిజర్వేషన్లను కోల్పోతారని భారత రాజ్యాంగంలో ఎటువంటి క్లాజులు లేదు. కేవలం రాష్ట్రపతి ఉత్తర్వులలో మాత్రమే ఈ నిబంధన ఉంది. ముందు హిందూమతంలోనే కొనసాగాలని చెప్పారు. తరువాత సవరించి సిక్కు లేదా బౌద్ధ మతాలలో కూడా కొనసాగించవచ్చని తెలిపారు. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవులు రాష్ట్రపతి ఉత్తర్వు 1950లోని పేరా-3 ను సవరించి వారికి షెడ్యూల్డ్ కులాల హోదా కల్పించాలని భారత జాతీయ దళిత క్రైస్తవుల ఫోరం తరపున డిమాండ్ చేస్తున్నాం.1950 రాష్ట్రపతి ఉత్తర్వులలోని 3వ పేరా ఆధారంగా షెడ్యూల్డ్ కులాల వారు హిందూయేతర మతాలను స్వీకరిస్తే వారు షెడ్యూల్డ్ కులాలుగా పరిగణింపబడరని, లకి రావలసిన రిజర్వేషన్ సంక్షేమ ఇతర ఫలాలకు అనర్హులుగా చేస్తూ వక్రమార్గంగా ఇచ్చిన ఆర్డర్ ఆర్టికల్ 25 కు వ్యతిరేకమని, ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగానికి విరుద్ధమని, ఈ ఆర్డర్ ను సమీక్షించాలని సుప్రీంకోర్టు తెలియజేసింది.. పంజాబ్ హర్యానా స్టేట్ హై కోర్ట్ సివిల్ అప్పీల్ నంబర్. 4870 ఆఫ్ 2015 కేసులో కులం మతం వేరని, ఆర్టికల్ 25 ప్రకారం ఏ మతన్నైన ప్రాక్టీస్ చేయవచ్చని, కులం పుట్టుకలోనే రక్తంలోను, సాంప్రదాయంగా సంక్రమిస్తుంది. విశ్వాసం మీద ,నమ్మకం మీద ఎన్ని మతాల అయినా స్వీకరించవచ్చని తీర్పునిస్తూ ,ఎస్సీ కులంలోనే పుడితే చివరి వరకు ఎస్సీ గానే ఉంటాడు, మతం కులాన్ని మార్చలేదని స్పష్టంగా తీర్పునివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 1995 నుండి 1997 వరకు వేసిన జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికతో పాటు పలు కమిషన్లపై విషయాన్ని ధృవీకరిస్తూ దళితుడు ఏ మతం తీసుకున్న వారికి ఎస్సీ హోదా కల్పించాలని సూచనలు కూడా చేయడం జరిగింది. ఆ ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1950లోఎస్సీ హోదా నిరాకరించబడిన దళిత సిక్కులు 1956లో దళిత బౌద్ధులు మత స్వేచ్ఛకై పోరాడితే 1990వ సంవత్సరంలో 1950 ఎస్సీ మూడో పేరా సవరించబడి, ఎస్సీ హోదా సాధించుకొని మత స్వేచ్ఛను కాపాడుకోగలిగారు. దళిత క్రైస్తవులకు, దళిత ముస్లింలకు ఎస్సి హోదా కల్పించాలని ఇప్పటికే సుప్రీంకోర్టులో దాదాపు 15 పిటిషన్లు నడుస్తూ ఉన్నాయి. ఈ అంశంపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి నోటీస్లు అందజేయడం కూడా జరిగింది. ఈమధ్య కాలంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పు సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని బెదరాల్సిన భయపడవలసిన అవసరం లేదు. ఈ తరపున కూడా సుప్రీంకోర్టు కొట్టి వేయనుంది. దళిత క్రైస్తవులు ఏకమై ఒక మహా లోకమై తప్పుడు మార్గంలో ఇచ్చిన రెసిడెన్షియల్ ఆర్డర్ పేరా బి3 తొలగించే వరకు పోరాటం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, దళిత క్రైస్తవ క్రిస్టియన్ ఫోరం జాతి అధ్యక్షులు అట్లూరి విజయకుమార్ గారి నాయకత్వంలో అందరి సహకారంతో 2023, ఉదయం 10:00 నుంచి సాయంత్రం మూడింటి వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష జరిగిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ దళిత క్రైస్తవ నాయకులు %ఐతీ%.రంజిత్ ఓఫీర్ గారు, ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, జాతీయ నాయకులు కోలా ప్రసాద్ గారు, మాదిగ సేన బెంజిమెన్ గారు, సుప్రీం కోర్ట్ అడ్వకేట్ ముందే మురళి గారు, ఘంటసాల ధర్మారావు గారు పల్నాడు జిల్లా అధ్యక్షులు, జల్ది మోజేష్ గారు గుంటూరు జిల్లా అధ్యక్షులు, గుండెబోయిన జాషువా గారు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెంకట నరసింహులు ( తిరుపతి,) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి శంకర్ జైకుమార్ , బాపట్ల జిల్లా అధ్యక్షులు రెవ. తివోతి , కంభంపాటి రమేష్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ , రెవరెండ్ జాషువా , నాగార్జున కర్లకుంట కాళీ మరికొందరు పాల్గొన్నారు.

## కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా సంక్షేమ పథకాలు అందించాం

**నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ .గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 19. (ప్రజా పాలన ప్రతినిధి.) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోని భాగంగా రొంపిచర్ల మండలంలోని కోనకంచివారి పాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ప్రజలు చెబుతున్న సమస్యలు పరిస్కారం కోసమే అభివృద్ధి పనులు చేబడుతున్నామని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్సీ కాలనీ రోడ్లు మరియు సైడ్ డ్రైనేజీ పనలు కొరకు 50 లక్షలు రూపాయలుతో శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో 210 మంది లబ్ధిదారులకు శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు వెళ్ళి నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను వివరించడం జరిగింది. నాలుగేళ్ళ పాలన పై ప్రజలు అభిప్రాయం అడగగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందిస్తున్న పాలన వలన నేరుగా మా వద్దకే పాలన అందింస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. తన తండ్రి దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి లాగే పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని సంక్షేమ పథకాలు అమలు పాలనకొనసాగిస్తూ తన వ్యక్తిత్వంలో, పాలనలో, ప్రజలకు మంచి చేయడంలో తాను వేసే ప్రతీ అడుగులోనూ తండ్రిని గుర్తు చేస్తూ ఆంధ్ర ప్రజలకు రాజన్న లేని లోటును మన జగనన్న తీరుస్తున్నారని, జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలును ప్రత్యర్థులు సైతం మేము వస్తే కొనసాగిస్తాం అంటున్నారు అంటే జగనన్న పాలన పై వారు కూడా అంగీకరించినట్లే మరి ఇలాంటి పాలన మీకు కావాలంటే రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపుకై ఫ్యాన్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపీపీ, వైస్-ఎంపీపీ, మండల కన్వీనర్, మార్కెట్ యార్డ్ చైర్మన్, డైరెక్టర్లు, ఎంపిటిసిలు సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు రెవెన్యూ, మండల పరిషత్, విద్యుత్ అధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, సొసైటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారధులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియ వివిధ హోదాలలో ఉన్న నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా బలంతోనే వైకాపా భూస్థాపితం..: జీవీ ఆంజనేయులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 19 (ప్రజా పాలన ప్రతినిధి)చట్టాన్ని న్యాయాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తూ చంద్రబాబు విషయంలో వైకాపా ప్రభుత్వం చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు లీగల్ ములఖత్ లో కోతలు విధించడం చట్ట వ్యతిరేకమన్నారు. చంద్రబాబు నాయుడుకి న్యాయ సహాయం అందకుండా ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరాధించారు. రాష్ట్రంలో వైకాపా అత్యంత నీచ్యానికి దిగజారి చంద్రబాబు నాయుడు కుటుంబం పై విషం చిమ్మటం దుర్మార్గమన్నారు. రాజమండ్రిలో ఉన్న టిడిపి అధినేత సతీమణి భువనేశ్వరికి మనోధైర్యం ఇవ్వాలంటే పోలీసులు అనుమతి కావాలని అనడం అత్యంత హేయమని, చట్టం నిబంధనలు పనిచేస్తున్నాయా అని ప్రశ్నించారు.తాడేపల్లి ప్యాలెస్ లో దోపిడిదారుల కనుసన్నల్లో రాజమండ్రి సబ్ జై పనిచేస్తుందని విమర్శించారు. అక్రమ అరెస్టుతో చంద్రబాబు నాయుడు కుటుంబానికి, టిడిపికి ప్రజల్లో వస్తున్న సానుభూతిని చూసి ఓర్వలేక వైసీపీ విషం చిమ్ముతుందన్నారు. ఆలస్యం అయినప్పటికీ అంతిమంగా న్యాయం గెలుస్తుందని కడిగిన ముత్యముల చంద్రబాబు నాయుడు బయటకు రావటం ఖాయమని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోయి రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వ్యవసాయానికి 9 గంటలు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం కనీసం రోజుకు ఐదు గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయలేని అసమర్ధ ప్రభుత్వం ఉందన్నారు. మార్గదర్శి సమస్త పై వేధింపులకు పాల్పడటం, యు రెడ్డిని పాత్రధారిగా జగన్ రెడ్డి తీసుకురావడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు కుటుంబం పై వైసీపీ చేస్తున్న దిగజారుడు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజా బలంతోనే వైకాపాల రాష్ట్రంలో భూస్థాపితం చేస్తారని ఆయన చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి అక్రమాలను ఎండబెడుతున్నందుకు ఈనాడు ఈటీవి సంస్థలపై వైకాపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న కక్ష సాధింపు చర్యలు దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. 60 ఏళ్ల నమ్మకం కలిగిన మార్గదర్శ సంస్థ పై వైకాపా జాబు సమస్త సిఐడితో వేధింపులకు గురిచేయడం జగన్ రెడ్డి కుట్రలో భాగమన్నారు.

## పేద విద్యార్థినికి కొవ్వలి ఆర్థిక సహకారం



నరసాపురం, అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం పట్టణంలోని 8వ వార్డుకు చెందిన నిరుపేద విద్యార్థిని సంకు శివప్రదీప ఎంసీఏ విద్య అభ్యసించేందుకు కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు నిమ్మకాయల గోపాలరావు నీలిమలు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం రామ్మోహన్ నాయుడు నివాసంలో శివప్రదీపకు అందజేశారు. ఈ సందర్భంగా కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకున్న రామ్మోహన్ నాయుడు మిత్రుడు బండారు విశ్వమోహన్ కుమార్ తనవంతుగా శివప్రదీపకు రూ.10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిమ్మకాయల గోపాలరావు మాట్లాడుతూ కొవ్వలి ఫౌండేషన్ సమాజానికి అందిస్తున్న సేవలను వివరించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కొవ్వలి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. రామ్మోహన్ నాయుడు సూచనల మేరకు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజానికి నిస్వార్థ సేవలను అందిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సంకు భాస్కరనాయుడు, నంద్యాల బాబు, నండా రామకృష్ణ, భోగిరెడ్డి ముత్యం, నంద్యాల హనుమంతు, సందక సురేష్, మల్లాడి మూర్తి, పొన్నమండ మురళీ, గుగ్గిలపు సూర్యనారాయణ (బుజ్జి), బండారు విశ్వ మోహన్, గునిశెట్టి రామకృష్ణ, ముస్కుడి రవి, చెల్లుబోయిన వాసు, నిమ్మకాయల బాబ్జీ, రేవు పద్మారావు, పంజా దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాట బాలలకు వారం లాంటిది కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ: డిప్యూటీ డైరెక్టర్ ఏ.సాంబశివరావు




బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 19: ఈ సందర్భంగాసాంబశివరావు మట్లాడుతూ బాపట్ల టౌన్ పరిధి లోని 33 వార్డ్ హైయర్ నగర్ లోని కార్డ్స్ స్వచ్ఛంద సంస్థ కార్యలయం లో పని చేయుచున్న 32 మంది కార్య కర్తలకు ప్రొవిజన్స్ ను సాంబశివరావు అంజేసినారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెరటి తోటల పెంపకం, గురించి కూరగాయలు పండించడం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జే రాజేశ్వరరావు ఏసీఓపి.అనూష, ఏసీఓ మరియమ్మ, కర్లపాలెం డిడి సువర్ణ రాజు తదితరులు ఈక్రమంలోపాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా హాస్పిటల్ ప్రారంభానికి ముఖ్య అతిధిగా హాజరైన టీడీపీ యువనేత డా.చదలవాడ ఆదిత్య



పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 19 (ప్రజా పాలన ప్రతినిధి. ):కర్నూలు జిల్లా శ్రీశైలం పరిధిలోని నన్నిపెంటలో డా??నాగరాజు స్థాపించిన శ్రీ సాయి బాబా హాస్పిటల్ ప్రారంభానికి నరసరావుపేట తెలుగుదేశం పార్టీ యువనేత డా.చదలవాడ ఆదిత్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు.పూజా కార్యక్రమాల్లో పాల్గొని పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆకాంక్షించారు.వైద్యో నారాయణో హరి అనే సూక్తిని నరనరాల్లో నింపుకున్నపుడే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలం అన్నారు.బాధతో వచ్చిన వారికి బాసటగా నిలిచి,వారిని పూర్తి ఆరోగ్యవంతులుగా ఇంటికి పంపించినపుడు కలిగే సంతోషం ఎంత సంపద ఉన్నా కలగదన్నారు.అదే స్ఫూర్తితో హాస్పిటల్ నిర్వహించి,పేద బడుగు,బలహీన వర్గాలకు వైద్యం అందించాలని డా.చదలవాడ ఆదిత్య ఆకాంక్షించారు.

## అందరి ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష.- వైఎస్సార్ సిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్



చీరాల, అక్టోబర్ 19, ప్రజాపాలన : ప్రజలందరి ఆరోగ్యానికి రక్ష గా నిలిచేందుకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన, అద్భుతమైన వరం లాంటి వైద్యసేవల పథకమే, జగనన్న ఆరోగ్య సురక్ష అని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మండలం రామకృష్ణాపురం-2 సచివాలయం పరిధిలో, జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండలం అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి, చీరాలమండలం జేసీఎస్ ఇంచార్జీ బుర్ల సాంబశివరావు, మాజీ వైస్ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, జిల్లాకార్యదర్శి బండారు శివ పార్వతి, శీలం వెంకటేశ్వరమ్మ, మాజీసర్పంచ్ మండా సత్యం,సచివాలయకన్వీనర్ కత్తుల వెంకట దుర్గారావు, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రంబుజ్జి, దివి జయరావు, సుబ్బారావు,మున్నంకిరణ్ రెడ్డి, పసుపులేటి కోటయ్య, పొగర్త ఆంజనేయులు, అందే చంటి, రమణయ్య, బడుగు రంజన్ కుమార్, గుర్రంజాన్సన్, పర్వతనేని శ్రీను, బుర్ల మురళి, కావూరి బాలకోటి రెడ్డి, సచివాలయ,వైద్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## రు.1.75కోట్ల వ్యయంతో ఇంటింటికి మంచినీటి కొళాయి



వేటపాలెం, అక్టోబర్ 19, ప్రజాపాలన : వేటపాలెం మండలం చల్లా రెడ్డి పాలెం పంచాయితీ, చేనేతపురి జగనన్న హౌసింగ్ కాలనీ నందు, శాశ్వత ప్రాతిపదికన ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటులో భాగంగా, 1 కోటి 75 లక్షల రూపాయలతో, నిర్మించనున్న వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని,భూమి పూజ చేశారు.కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఎంపీడీఓ రూతమ్మ, ఆర్ డబ్ల్యూ.ఎస్. డి.ఇ.సతీష్‌చంద్ర, ఏ.ఇ రామ్‌కుమార్, వైసిపి వేటపాలెంమండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల లేళ్ల శ్రీధర్,పులి సోమయ్య, బొంతగొర్ల కోటేశ్వరరావు, గడ్డం పోలీసు,ఆతిన బొంతయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, పిట్టుసుబ్బారావు, కటారి బిటయ్య, కటారి సోమయ్య, కోడూరి జాలయ్య, కట్టా గంగయ్య, దంతం హనుమంతు, కర్ణ లక్షరావు, వాయిల రమేష్, సున్నపు నాగేశ్వరరావు, వాయిల రమేష్, సున్నపు నాగేశ్వ రరావు, కర్ణ ప్రసాద్, షేక్ హౌలీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



కార్వేటినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమ కేసులో ఏ విధంగా యిరికించారు, చంద్రబాబు నాయుడు గారిని ఏ ఆధారాలు లేని కేసులో ఏ విధంగా అరెస్ట్ చేసారో ? ప్రజలకి అవగాహన కల్పించడం కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "బాబుతో నేను" అనే కార్యక్రమం చేపట్టి కర పత్రాలను మహిళలకు, రైతులకు ప్రజలకు అందచేసి అక్రమ కేసు ఏ విధంగా పెట్టారో వివరిస్తూ, చంద్రబాబు నాయుడు గారికి సంఘీభావం తెలుపుతూ కార్వేటినగరం గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్నాథం గారి ఆధ్వర్యం లో కార్యక్రమ%శీ% చేశారు ప్రతి ఫోన్ ద్వారా 92612 92612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని కోరిన కార్వేటినగరం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుకార్యక్రమంలో మండల అధ్యక్షులు చెంగల రాయ్‌లి లియాదవ్,ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి,క్లస్టర్ ఇంచార్జీలి లినాగేశ్వర రాజు,యూనిట్‌లి లిఇంచార్జీ రవి యాదవ్,87వ బూత్ కన్వీనర్‌లి లికే.సందాని,మాజీ మండల అధ్యక్షులు వాసుదేవ రెడ్డి మాజీ వైస్ ఎం.పీ.పీ రవి కుమార్,మండల ఉపాధ్యక్షులు సోమ శేఖర్,త్యాగ రాజు,టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు మణి,నియోజక వర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్.సెక్రటరీ దేవా రెడ్డి,సెక్షన్ ఇంచార్జీ లు సురేష్,ముని బాబు,సుధాకర్ రెడ్డి,సుశీల ,శీను,మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులి

## ఉప ముఖ్యమంత్రి కుమార్తె కృపా లక్ష్మికి ఘన స్వాగతం



నెల్లూరు ప్రజాపాలన ప్రతినిధి :జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గారి కుమార్తె రాష్ట్ర మహిళా నాయకురాలు కృపా లక్ష్మి గారికి పాలసముద్రం మండల వైఎస్ఆర్సిపి నాయకులు మండల కన్వీనర్ తులసి యాదవ్ ఆధ్వర్యంలో భారీ స్వాగతం పలికారు. మండల వైఎస్ఆర్సిపి నాయకులు జెడ్పిటిసి సభ్యులు కృపా లక్ష్మి గారికి పుష్పగుచ్చాలు అందించి సెలవతో సత్కరించారు. మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు , మహిళలతో మంగళహారతులు, దారి పొడవునా పూల వర్షం కురిపించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును కృపా లక్ష్మి గారు ప్రారంభించారు. కృపా లక్ష్మి గారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పెద్దపీట వేశారని , ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు మాత్రలు అందజేసి, కొన్ని పెద్ద పెద్ద సమస్యలైనచో పెద్ద ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తున్నారని, కంటి పరీక్షల నిర్వహించి కళ్లజోడులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని, కాబట్టి రానున్న సార్వత్రిక ఎన్నికలలో 175 స్థానాలకు 175 స్థానాలు మరొకసారి జగన్మోహన్ రెడ్డిగారిని 30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ తులసి యాదవ్, జడ్పిటిసి సభ్యులు అన్బాలగన్, వైస్ ఎంపిపి శేఖర్ యాదవ్ , మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది డాక్టర్ల బృందం పాల్గొన్నారు.

## సింగనబంద గ్రామ పంచాయతీలో పొలంబడి లో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 19: విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం భీమిలి మండల వ్యవసాయధికారి బి.శివకోమలి మాట్లాడుతూ వరి పంటలో సమగ్ర యాజమాన్యం పద్ధతులు గురించి వివరిస్తు తక్కువ పెట్టుబడితో సాగు ఖర్చు ను తగ్గించటమే పొలంబడి యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని ,అలాగే పొలం పరిసరాల విశ్లేషణ చేసి , మిత్ర పురుగుల సంరక్షణ ,మరియు ప్రస్తుత వాతావరణంలో వరి తెగులు మరియు పురుగుల నుండి సంరక్షించేందుకు సరైన తెగులు మరియు పురుగు మందులు తగిన మోతాదులో వాడాలని సూచించారు .అలాగే క్షేత్ర పరిశీలన తరువాత వరి రకం ఎం టి యు -1121, అన్నపూర్ణ లో అధికం గా పాముపొడ తెగులు గుర్తించారు నివారణకు గాను హెక్సాకొనాజోల్ 400 ఎమ్ ఎల్ మందును 1 ఏకరాకి పిచికారి చెయ్యాలని ,అలాగే అకుముడ త పురుగుకుగాను ఎసిఫేట్ 300 గ్రాములు మందును 1 ఏకరానికి పిచికారి చెయ్యాలి అని తెలిపిరి. .సాంబామసురి రకం లో అగ్గితెగులు గుర్తించారు నివారణ కొరకు ట్రైసైకిలోజోల్ 400 ఎం ఎం ఎల్ మందును ఏకరానికి పిచాకారి చేసుకోవాలని సూచించారు. తదనంతరం రైతులకు సమగ్ర పురుగు నివారణ కిట్ లు అందించారు.అలాగే వరిపోలాల్లో తూర్పు పడమర దిశగా కాలి బాటలు తీసుకోవాల్సిందిగా సూచించారు.కాలి బాటలు తీసుకోవడం వల్ల గాలి,వెలుతురు పంటకి బాగా తగిలి తెగులు మరియు పురుగు నివారణ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగనబంద వ్యవసాయ సహాయకులు ఎల్. హరీష్ , బి.రమేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతను, సమగ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత: ఒమ్మి రఘురామ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :భారత దేశ ఐక్యతను, దేశ సమగ్రతను కాపాడడం దేశంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు ఆజాధికా అమృత్ మహోత్సవంలో నా మట్టి - నా దేశం కార్యక్రమం ఈరోజు జిల్లా నెహ్రూ యువకేంద్ర మరియు మణికర్ణిక యువజన సంఘం , పెద్దాపురం బ్లాక్ ఆధ్వర్యంలో ఒక భారతం - శ్రేష్ఠ భారతం నినాదంతో జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వసంతకుమార్ అధ్యక్షతన సభను నిర్వహించి, మండలం లో 16 పంచాయితీల నుండి సేకరించిన అమృత కలసాలతో ర్యాలీ నిర్వహించి మా తరం - ఈ తరం - వందేమాతరం అని భారత్ మాతాకీ జై అనే నినాదాలతో దేశభక్తి ప్రదర్శించారు. జగ్గంపేట సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేసి భారత్ మాతాకీ జై అని నినదించారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి రఘురామ్ ముఖ్య అతిధిగా పాల్గొని ఈ కార్యక్రమ విష్టతను వివరించి, అమరవీరుల త్యాగాలను మనం అందరం గుర్తించుకోవాలని, వారికి నివాళులు అర్పించాలని అన్నారు. ఈ సేకరించిన మట్టితో ఢిల్లీ లో ఈ నెల 30, 31 వ తారీఖు అమృత వనం ఏర్పాటు చేసి దేశ ఐక్యత, సమగ్రత ను తెలియజేసే స్థూపం ఏర్పాటు చేయనున్నారన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ ప్రభుత్వ కార్యక్రమంలో మండలంలో అన్ని శాఖలు సమష్టిగా పనిచేసాయని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి గున్నాబత్తుల అనుషా మరియు కె గుణశేఖర్ మాట్లాడుతూ పెద్దాపురం డిజిజన్ లో నెహ్రూ యువకేంద్ర ప్రతి కార్యక్రమం చేయడం జరుగుందని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకూరి మేరీవిజయ జయరాజు,టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, మండల సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు,నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాసు, కట్టు రాజు, గున్నాబత్తుల వీరబాబు, మొగిలంక శ్రీవాస్, కార్యదర్శి లక్ష్మీ, మండలంలో వివిధ సచివాలయాల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, వాలంటీర్లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## భవానీ భక్తులకు భిక్ష అందచేసిన వజ్రకూటం సర్పంచ్ సకురు గుర్రాజు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా శంఖవరం మండలం వజ్రకూటం గ్రామ సర్పంచ్ సకురు గుర్రాజు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు వరుసలో ఉంటాడని తెలిసిన విషయమే. స్వతహాగా దుర్గమ్మ అమ్మవారి భక్తుడైన సర్పంచ్ గుర్రాజు దేవి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని భవానీ మాలధారణ వేయకపోయినా అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో కొలుస్తారు.భక్తి భావంతో గురువారం కత్తిపూడి నుండి రాజమండ్రి వరకు జాతీయ రహదారిపై బెజవాడ దుర్గమ్మ మాలధారణ చేసిన భవానీ భక్తులకు తన సొంత వాహనంపై వెళ్లి భిక్ష మరియు ఫలహారం పార్సిల్ రూపంలో అందచేశారు.ఈ సందర్భంగా ఆయనని పలువురు భవానీలు అమ్మ దయతో సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం



బ్రహ్మంగారిమఠం ప్రజా పాలన ప్రతినిధి: ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించి ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయమని బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టిపల్లె సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి మరియు మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి లు పేర్కొన్నారు.కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టి పల్లె పంచాయతీ పరిధిలోని %చీ%.గొల్లపల్లి ఎంపీపీ స్కూల్ నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సర్పంచ్ మరియు డైరెక్టర్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు . అనంతరం వారు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ల ను పంపిణీ చేసి అంగన్వాడి స్టాల్స్ ను పరిశీలించారు. కార్యక్రమంలో బద్వేల్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో చంద్రహాసరెడ్డి, సుబ్రమణ్యం రావు (ఎమ్మెస్ ఆర్తో) శశిధర్ (ఎండి జనరల్) ప్రభుత్వ వైద్యాధికారి మల్లేష్, అంగన్వాడి సూపర్వైజర్ ప్రత్యూష , ఉప సర్పంచ్ పోతులూరయ్య తో సహ వైద్య సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఈ సి క్యాంప్ లో సత్తా చాటిన నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి.): 23వ ఆంధ్ర ఎన్ సి సి బెటాలియన్ ఆధ్వర్యంలో గత 10రోజులుగా చీరాల లో జరుగుతున్న ఎన్.సి.సి శిక్షణా శిబిరంలో నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు సత్తాచాటారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.శ్రీనివాస కుమార్ తెలిపారు.ఈ మేరకు శిక్షణా శిబిరం ఆఖరిరోజు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 23వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ చేతుల మీదుగా మెడల్స్ బహుకరించారు. పురుషుల విభాగంలో ఎం.జస్వంత్,బి.యువరాజు,డి. వి హరీష్ మెడల్స్ సాధించగా,మహిళల విభాగంలో ఐ.శృతి, జి.చిన్మయి, బి.వి రాణి లు మెడల్స్ సాధించారు.వీరితో పాటుగా మీరా జాస్మిన్,కావ్య లు ఉత్తమ ప్రతిభ కనపరచి ప్రశంస పత్రాలు అందుకున్నారు. మెడల్స్ సాధించిన విద్యార్దులను కళాశాల యాజమన్యం ,%చీజజ% అధికారి రాజేష్ బాబు,అధ్యాపక మరియు అధ్యపకేతర సిబ్బంది,విద్యార్థులు అభినందించారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకర్



నరసాపురం, అక్టోబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం కొప్పర్రు గ్రామంలో శ్రీ సీతారామ స్వామివారి దేవస్థానంలో రావూరి ఉమామహేశ్వరరావు (బాబ్జి), ఆయన కుమారుడు జనసేన పార్టీ నాయకుడు రావూరి సురేష్ కుమార్ ఆర్థిక సహకారంతో నిర్మించిన ఆధ్యాత్మిక మండపాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం భక్తులకు, స్వామిలకు రావూరి సురేష్ కుమార్ ధన సహాయంతో అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు జనసేన- తెలుగుదేశం రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న), పలువురు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

## లియో నాన్ థియేట్రికల్ పార్ట్ నర్స్ ఇవే!




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజు దర్శకత్వం లో తెరకెక్కిన లియో చిత్రం నేడు వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో గ్రాండ్ రిలీజ్ అయ్యింది. నేడు ఈ సినిమా మంచి ఓపెనింగ్స్ ను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ సినిమా కి సంబందించిన నాన్ థియేట్రికల్ పార్ట్ నర్స్ పై తాజాగా క్లారిటీ వచ్చింది. ఈ చిత్రం యొక్క డిజిటల్ హక్కులను ప్రముఖ స్ట్రీమింగ్ దిగ్గజం అయిన నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. అదే విధంగా శాటిలైట్ హక్కులను టీవీ ఛానల్ జెమిని సొంతం చేసుకుంది. త్రిష హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో సంజయ్ దత్, అర్జున్, ప్రియా ఆనంద్, గౌతమ్ మీనన్ లు కీలక పాత్రల్లో నటించారు. అనిరుద్ రవి చందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

## దసరా చిత్రాలతో విజయ్ దేవరకొండ.!




మన టాలీవుడ్ సినిమా దగ్గర బిగ్గెస్ట్ మూవీ ఫెస్టివల్స్ లో సంక్రాంతి ఆ తరువాత విజయ దశమి, దసరా రేస్ లే పెద్దవి అని చెప్పాలి. మరి వాటిలో ఆల్రెడీ ఈ ఏడాది మొదటి బిగ్గెస్ట్ ఫెస్టివల్ సంక్రాంతికి సెన్సేషనల్ హిట్స్ రాగా ఈ నెక్స్ట్ అయితే దసరా కానుకగా మూవీ లవర్స్ కి అయితే ఇప్పుడు ఫీస్ట్ వచ్చింది. ఇక ఈ భారీ రేస్ లో మొత్తం మూడు సాలిడ్ చిత్రాలు వస్తుండగా ఈ మూడింటి తో పాటుగా మన టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ రాబోతున్నట్టుగా తెలుస్తుంది. విజయ్ 13వ చిత్రం దర్శకుడు పరశురాం పెట్ల కాంబినేషన్ చేస్తున్న రెండో సినిమా “ఫ్యామిలీ స్టార్” నుంచి నిన్ననే ఇంట్రెస్టింగ్ టైటిల్ వీడియో రాగా దీనికి అదిరే రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ వీడియోని అయితే ఇప్పుడు దసరా రిలీజ్ చిత్రాలు “భగవంత్ కేసరి” అలాగే “టైగర్ నాగేశ్వరరావు” సహా “లియో” చిత్రాలతో అటాచ్ చేసి రాబోతుంది అని తెలుస్తోంది. దీనితో సినిమా రీచ్ కి ఇది మంచి ప్లానింగ్ అని చెప్పాలి. ఇక ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తుండగా గోపి సుందర్ సంగీతం అందిస్తున్నాడు అలాగే దిల్ రాజు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది బిగ్ మూవీ ఫెస్టివల్ సంక్రాంతి కానుకగా విడుదల కాబోతోంది.

## షారుఖ్ ని అడిగే గట్స్ నాకు లేవు: కరణ్ జోహార్



బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన గత రెండు చిత్రాలు కూడా సెన్సేషనల్ హిట్స్ గా నిలిచిన సంగతి తెలిసిందే. అలాగే ఈ చిత్రాలతో పాటుగా షారుఖ్ పలు చిత్రాల్లో తాను క్యామియోలో నటించినవి కూడా ఉన్నాయి. మరి ఆ చిత్రాల్లో భారీ చిత్రం “బ్రహ్మాస్త్ర” అలాగే నెక్స్ట్ అయితే “టైగర్ 3” లో కూడా తాను ఉన్న సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాలతో పాటుగా షారుఖ్ మరో సినిమాలో కూడా క్యామియో కనిపించేవాడట. అయితే ఆ చిత్రమే బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మరియు నిర్మాత అయినటువంటి కరణ్ జోహార్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసాడు. తాను తెరకెక్కించిన రీసెంట్ చిత్రం “రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహాని” చిత్రంలో నేను అడిగితే షారుఖ్ కూడా క్యామియోలో నటిస్తాడు అని కానీ నాకు అతన్ని అడిగేంత గట్స్ లేవు అని కరణ్ జోహార్ తెలిపాడు. దీనితో ఈ ఇంట్రెస్టింగ్ స్టేట్మెంట్ బాలీవుడ్ వర్గాల్లో వైరల్ గా మారింది.

## విజయ్ దేవరకొండ.. కత్తి పట్టబోతున్నాడా?




రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఖుషి తర్వాత ఒక్కసారిగా స్పీడ్ పెంచేసాడు. ప్రస్తుతం పరుశురామ్ దర్శకత్వంలో ఒక ఫ్యామిలీ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా సంక్రాంతికి రాబోతోంది. అలాగే లిస్టులో గౌతం తిన్ననూరితో కూడా ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పోలీస్ అలాగే గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లో రాబోతోంది. ఇక వీటితోపాటు విజయ్ దేవరకొండ మరో రెండు ప్రాజెక్టులు విషయంలో చర్చలు జరుపుతున్నాడు. అందులో ముఖ్యంగా రాహుల్ సంకృత్యన్ ప్రాజెక్టును త్వరలోనే స్టార్ట్ చేసే అవకాశం ఉంది. ఇంతకుముందు వీరి కలయికలో టాక్సీవాలా అనే సినిమా వచ్చింది.

ఇక రాహుల్ ఆ తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్ అనే సినిమా చూశాడు. అది కూడా బాక్స్ ఆఫీస్ వద్ద పరవాలేదు అనిపించింది. ఇక ఇప్పుడు విజయ్ తో చేయబోయే సినిమాను రాహుల్ మైత్రి మూవీ మేకర్స్ ప్రొడక్షన్లో తెరపైకి తీసుకురాబోతున్నాడు. ఇక ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయం వైరల్ అవుతుంది. ఈ సినిమాను దర్శకుడు రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. కాస్త యాక్షన్ తో పాటు సీరియస్ డ్రామాని కూడా ఇందులో హైలెట్ చేస్తారట. ఇక 90ల కాలంలో పిరియడ్ డ్రామాగా ఈ సినిమా ఉంటుందని ఒక టాక్ అయితే వినిపిస్తోంది. బహుశా మొదటిసారి విజయ్ దేవరకొండతో దర్శకుడు కత్తి పట్టిస్తారని గుసగుసలు వినిపిస్తున్నాయి. రాయలసీమ బ్యాగ్రౌండ్ లో వచ్చిన కథలలో దాదాపు అందరూ మాస్ హీరోలు కూడా కత్తులు పట్టుకున్న వారే. ఇక విజయ్ దేవరకొండ కూడా అదే రూట్లో వెళతాడా? లేదంటే మరొక వివిధమైన పాయింట్ ఏదైనా హైలెట్ చేస్తాడా అనేది చూడాలి. ప్రస్తుతం అయితే విజయ్ దేవరకొండ ప్రతి కథ కూడా డిఫరెంట్ గా ఉండేలా చూసుకుంటున్నాడు. ఒక సీరియస్ సినిమా చేసినప్పుడు మధ్యలో ఫ్యామిలీకి దగ్గర అయ్యేలా క్లాస్ కథలను కూడా చేస్తున్నాడు. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమాను వీలైనంత త్వరగా పూర్తిచేసి గౌతమ్ ప్రాజెక్టును కూడా వచ్చే ఏడాది సమ్మర్ నాటికి ఫినిష్ చేయాలని ఒక టార్గెట్ పెట్టుకున్నాడు. దాంతోపాటు రాహుల్ ప్రాజెక్టును కూడా కొనసాగించి తొందరగానే ముగించే ఛాన్స్ ఉందట.

## 500 కోట్ల క్లబ్‌లో టాప్- 5 హీరోయిన్స్



వరుసగా బాక్సాఫీస్ వద్ద 500కోట్ల క్లబ్‌లు, 1000 కోట్ల క్లబ్ లు సాధ్యమవుతున్నాయి. బాహుబలి - బాహుబలి 2- దంగల్- ఆర్.ఆర్.ఆర్ -2.0- పద్మావత్- కేజీఎఫ్ 2- పఠాన్- జవాన్- జైలర్- గదర్ 2 చిత్రాలు 500కోట్ల క్లబ్ లు అందుకున్నాయి. వీటిలో మెజారిటీ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లోను చేరాయి. ప్రభాస్, అమీర్ ఖాన్, యష్- షారూఖ్ ఖాన్- రామ్ చరణ్- ఎన్టీఆర్ లాంటి స్టార్లు 1000కోట్ల క్లబ్ హీరోలు అయ్యారు. 2.0, జైలర్ చిత్రాలతో రజనీకాంత్ 500కోట్ల క్లబ్ లో చేరారు. ఇక కథానాయికల్లో 500 కోట్ల క్లబ్ సినిమాల్లో నటించినది ఎందరు? అన్నది ఆరా తీస్తే తెలిసిన సంగతులివి. భారతీయ సినిమా చరిత్రలో సుమారు డజను మంది కథానాయికలు 500 కోట్ల క్లబ్ లో చేరడం ఆసక్తికరం. అనుష్క, రమ్యకృష్ణ, దీపిక పదుకొనే, ఫాతిమా సనాషేక్, సన్య మల్హోత్రా, శ్రీనిధి శెట్టి, ఆలియా భట్, ఎమీజాక్సన్, నయనతార- అమీషా పటేల్.. ఇలా కొందరు కథానాయికలు 500 కోట్ల క్లబ్ సినిమాల్లో నటించారు. ఇందులో కొందరు 1000 కోట్ల క్లబ్ నాయికలు అయ్యారు. అందాల కథానాయికలు అనుష్క శెట్టి, రమ్యకృష్ణ 500కోట్ల క్లబ్ లో చేరారు. తమ అందం నటనతో దశాబ్దాల పాటు ఏలిన ఈ భామలు రికార్డ్ బ్రేకింగ్ చిత్రాలతో చరిత్రలో నిలిచారు. బాహుబలి 2 చిత్రం 1000 కోట్లు పైగా వసూలు చేయడంతో ఆ ఇద్దరు కథానాయికలను 1000 కోట్ల క్లబ్ నాయికలుగా పిలవొచ్చు. దంగల్ సినిమాతో ఫాతిమా సనాషేక్, సన్య మల్హోత్రా 500 కోట్ల క్లబ్, 1000 కోట్ల క్లబ్ నటీమణులు అయ్యారు. అమీర్ నటించిన ఈ సినిమా ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా. ఇందులో ఫాతిమా, సన్య అథ్లెట్లుగా నటించారు. వారి నటనకు గొప్ప పేరొచ్చింది. ఆ తర్వాత కథానాయికలుగా బాలీవుడ్ లో ఆ ఇద్దరూ ఎదిగారు. కేజీఎఫ్ 2లో కథానాయికగా నటించిన శ్రీనిధి శెట్టి కెరీర్ ఆశించిన స్థాయిలో రాణించకపోయినా తను కూడా 500 కోట్ల క్లబ్ నాయిక. కేజీఎఫ్ 2 చిత్రం 1000 కోట్ల క్లబ్ లోను చేరింది. ఆర్.ఆర్.ఆర్ లో నటించిన ఆలియాభట్ 1000 కోట్ల క్లబ్ నాయిక. ఆలియా భారతదేశం లోనే అగ్ర కథానాయికగా రాణిస్తోంది. 2.0 చిత్రంలో నటించిన ఎమీజాక్సన్ 500 కోట్ల క్లబ్ నాయిక. రజనీకాంత్ కెరీర్ లో కాస్ట్ ఫెయిల్యూర్ గా నిలిచిన ఈ చిత్రం అద్భుత వసూళ్లను సాధించినా చాలా చోట్ల పంపిణీదారులకు నష్టాలొచ్చాయి. ఈ చిత్రంలో నటించిన రజనీకాంత్, ఎమీజాక్సన్, అక్షయ్ కుమార్ లకు గొప్ప పేరొచ్చింది. “మాన్షన్ 24” పఠాన్ - జవాన్ చిత్రాలతో దీపిక పదుకొనే 500 కోట్ల క్లబ్ తో పాటు, 1000 కోట్ల క్లబ్ లో చేరింది. జవాన్ చిత్రంతో అందాల నయనతార 1000 కోట్ల క్లబ్ అందుకుంది. నయనతార సౌతిండియా సూపర్ స్టార్ గా ఏల్తోంది. ఇప్పుడు ఉత్తరాదినా నయన్ సంచలనాలు మొదలయ్యాయి. ఇక 500 కోట్ల క్లబ్ లో చేరిన జైలర్ చిత్రంలో స్పెషల్ నంబర్ లో కనిపించిన తమన్నా బాహుబలి ఫ్రాంఛైజీలోను నటించడం ఆసక్తికరం. సన్నీడియోల్ నటించిన గదర్ 2 చిత్రం 500 కోట్లు పైగా వసూలు చేసింది. ఇందులో నటించిన అమీషా పటేల్ కి పేరొచ్చింది. అమీషా ఇప్పుడు 500 కోట్ల క్లబ్ నాయిక. దాదాపు డజను మంది కథానాయికల పేర్లు ఇప్పటికే 500 కోట్ల క్లబ్ లో చేరాయి.



## మ్యూజిక్ అంటే దక్షిణాదిలో ఈ ముగ్గురేనా?



దక్షిణాదిలో ఏ స్టార్ హీరో సినిమా మొదలైనా వినిపిస్తున్న పేర్లు అనిరుధ్, తమన్, దేవిశ్రీ ప్రసాద్. ఇక ఈ ముగ్గురిలో సూపర్ స్టార్ రజనీకాంత్ నుంచి టాలీవుడ్ టాప్ హీరోల వరకు జపిస్తున్న పేరు అనిరుధ్. కమల్‌తో ‘విక్రమ్’, విజయ్‌తో ‘బీస్ట్’ ‘లియో’, రజనీతో ‘జైలర్’ వంటి బ్లాక్ బస్టర్లని అందించడంతో టాలీవుడ్ టాప్ స్టార్స్ కూడా అనిరుధ్ జపం చేస్తున్నారు. మహేష్ బాబు, అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి స్టార్స్ కూడా అతనే కావాలి అంటుండటంతో అనిరుధ్‌కు భారీ డిమాండ్ పెరిగిపోయింది. తన తరువాత లైన్‌లో ముందు వరుసలో నిలిచిన సంగీత దర్శకులు దేవి శ్రీప్రసాద్, తమన్. అయితే ఇప్పుడు వరుస మారింది. అనిరుధ్ తరువాత బిజిఎమ్స్ విషయంలో టాలీవుడ్‌లో ఏ హీరోని కదిలించినా తమన్ పేరే ప్రధానంగా వినిపిస్తోంది. ఆ తరువాతే దేవి శ్రీప్రసాద్ పేరు వినబడుతోంది. ‘పుష్ప’తో జాతీయ స్థాయిలో దేవి పురస్కారం సొంతం చేసుకున్నా కానీ రేసులో మాత్రం తమన్ ముందు వరుసలో నిలుస్తూ స్టార్ హీరోలకు ఫస్ట్ ఛాయిస్ అవుతున్నాడు. ఇక తమిళంలో పాటు తెలుగులోనూ చిన్న చిన్నగా అనిరుధ్ డామినేషన్ మొదలవుతోంది. ‘విక్రమ్’, ‘జైలర్’ల బిజిఎమ్స్ విన్న స్టార్స్ అంతా ఇప్పుడు అతనే కావాలని డిమాండ్ చేస్తున్నారట. అనిరుధ్ ప్రస్తుతం తెలుగులో ఎన్టీఆర్ ‘దేవర’, విజయ్ దేవరకొండ ‘విడీ 12’ చిత్రాలతో పాటు తమిళంలో ‘ఇండియన్ 2’, తలైవర్ 170, తలైవర్ 171 వంటి ప్రెస్టీజియస్ మూవీస్ ఉన్నాయి. తమిళంలో ఏ.ఆర్.రెహమాన్, జీ,.వి. ప్రకాష్ కుమార్, డి. ఇమాన్ వంటి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్స్ ఉన్నా కానీ మెయిన్ డిమాండ్ మాత్రం అనిరుధ్‌కే ఉంది. ఇక తెలుగులో మనం, టెంపర్, గోపాల గోపాల, సోగ్గాడే చిన్నినాయనా’ వంటి సినిమాలతో మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకున్న అనూప్, కొత్త బంగారు లోకం, లీడర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు’, ‘అఆ’, శతమానం భవతి, మహానటి, వంటి ఎవర్ గ్రీన్ హిట్ ఆల్బమ్స్ అందించిన మిక్కీ.జె. మేయర్, భీమ్స్ సిసిరోలియో వంటి వాళ్లు ఉన్నా..వరుస హిట్‌లని తమ సంగీతంతో అందించినా తెలుగులో మాత్రం తమన్, దేవిల పేర్లే ప్రధానంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న మ్యూజిక్ డైరెక్టర్లలో చాలా మంది టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్స్ ఉన్నారు. వారిని పక్కన పెట్టి దక్షిణాది సినిమాలకు అనిరుధ్, తమన్, దేవిలనే ఎంచుకోవడం విడ్డూరంగా ఉందినే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టార్స్ ఈ ముగ్గురిని మాత్రమే ప్రోత్సహించకుండా టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్స్‌కి అవకాశం ఇస్తే బాగుంటుందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ వారం ‘లియో’తో అనిరుధ్, భగవంత్ కేసరితో ‘తమన్ పోటా పోటీగా పోటీపడబోతున్నారు. కానీ ఇప్పటి వరకు మాత్రం తమన్ ఈ పోటీలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాడు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.